# ప్రతిష్ట ఉత్సవాలకు సిద్ధమైన నూతన దేవాలయం


8లో...




నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 31, మే 2025 16 పేజీలు




2లో..

# ఉమ్మడి నల్లగొండ దేశానికి.. భాండాగారంగా నిలపాలి

- పథకాల అమలుకు అధికారులు పునరంకితం కావాలి
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- ధాన్యం సేకరణలో అగ్రగామిగా నిలిచాము
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పథకాల అమలులో పారదర్శకత ఉండాలి
- అవినీతికి ఆస్కారం ఇవ్వద్దు
- ఎస్ ఎల్ బి సి టన్నెల్ పూర్తికి హామీ
- సూర్యాపేట, నల్లగొండ నడుమ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ





# ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ నిధులు స్వాహా

2లో...



- లక్షల రూపాయలు గోల్ మాల్
- పరికరాల కొనుగోలు పేరిట బిల్లులు
- చోద్యం చూస్తున్న వైద్యారోగ్య శాఖ
- విచారణ జరిపిస్తే వెలుగులోకి రానున్న మరిన్ని అక్రమాలు
- గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం

*భువనగిరి, మే 30 ప్రభాతవార్త:*
మారుమూల గ్రామాల ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్వాహణకు మంజూరు అయిన రూ.లక్షలు గుటకాయ స్వాహా అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మురుగు పర్చడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ పథకానికి కేంద్రం శ్రీకారం చుట్టింది.

# పుట్టిన ఊరిపై మమకారం అభివృద్ధికి సహకారం



*తిరుమలగిరి మే 30 ప్రభాతవార్త.*
ఉన్న ఊరు కన్నతల్లిని మరవ వద్దని తాను పుట్టిన ఊరుపై మమకారం తో గ్రామ అభివృద్ధిలో సహకారం అందిస్తూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయని కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో పవర్ మేక్ ప్రాజెక్టు లిమిటెడ్ హైదరాబాద్ వారు ఉచితంగా అందించిన కుట్టుమిషన్లను మహిళలకు శుక్రవారం అందజేశారు.

16లో...

# ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించాలి

*భువనగిరి, మే 30 ప్రభాతవార్త:*
జూన్ 7 పవిత్ర బక్రీద్ పండుగ ఉన్నందున ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టరు హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు మినీ మీటింగ్ హాలులో బక్రీద్ పండుగ పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.



జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

16లో...

# ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ సిబ్బంది సమస్యలు పరిష్కారానికి దర్బార్

16లో...

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



*నల్గొండ. ప్రభాతవార్త .మే .30*
పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆర్మ్డ్ రిజర్వు సిబ్బందికి ఏర్పాటు చేసిన "దర్బార్" కార్యక్రమంలో జిల్లా ఎస్పి అన్నారు. ఆర్మర్డ్ రిజర్వు సిబ్బందికి నిర్వహించిన దర్బార్ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సాయుధ సిబ్బంది తో మాట్లాడి వారికి విధినిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులు,సమస్యలు, వ్యక్తిగత సమస్యలు,వినతులను అడిగి తెలుసుకునీ సమస్యలను వెంటనే పరిష్కరించే విధముగా కృషిచేస్తాను అని తెలిపారు.

# ఉమ్మడి నల్లగొండ దేశానికి భాండాగారంగా నిలవాలి

### ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు ఉద్యోగులు రాష్ట్ర అవతరణ దినోత్సవం నుండి పునరంకితం కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రధానమైన పథకాలైన దాన్యం సేకరణ, వ్యవసాయం, రుతుపవనాలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి పథకాలపై ఉమ్మడి నల్గొండ జిల్లా కు సంబంధించి నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పంటలు, ధాన్యం సేకరణ ,నీటిపారుదల విషయంలో రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్న జిల్లాగా పేరుగాంచిందని, నల్గొండ జిల్లా భారతదేశానికి భాండాగారంగా నిలవాలని ఆకాంక్షి ంచారు .నల్గొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధి రాష్ట్రానికి మార్గదర్శకం కావాలని అన్నారు. అధికారులు ఇప్పటి వరకు ఉన్న నిర్లిప్తతని వదిలేసి పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలని, ముఖ్యంగా రానున్న రాష్ట్ర అవతరణ దినోత్సవం నుండి ప్రజల సేవకు అందరు కలిసి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారులందరూ మరింత ప్రతిభావంతంగా పనిచేయాలని కోరారు. ఇరిగేషన్ విషయంలో కృష్ణాజలాలను పూర్తిగా వాడుకునేందుకు తమ హయాంలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ ను పూర్తి చేస్తామని చెప్పారు. వివిధ పథకాల అమలులో ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణలోకి తీసుకోవాలని, సంక్షేమానికి సంబంధించి శాసనసభ్యుల మాటే చివరి మాటగా పాటించాలని ,అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .వర్షాకాలం లోపు సివిల్ పనులన్నింటికీ టెండర్లు, ఇతర అనుమతులన్నీ పూర్తి చేసుకుని వర్షాలు తగ్గిన వెంటనే పనులు చేపట్టే విధంగా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఈ సంవత్సరం లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములను మంజూరు చేస్తామని, ఇందుకుగాను స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్లతో ఆయన కోరారు. నల్గొండ జిల్లాకు అదనంగా ఏ ఈ ఓ లు కావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు ఏఈఓ లను నియమించుకునే అధికారం కలెక్టర్లకు ఇచ్చామని, అందువల్ల వెంటనే అవసరమైనంత మంది ఏ ఈ ఓ లను నియమించుకుని ప్రభుత్వానికి అనుమతి కోసం రాయాలని ఆయన సూచించారు .జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు అవకాశం ఉందని, అందువల్ల రైతులు పామాయిల్ తోటలు పెంచాలని, ప్రత్యేకించి నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఎక్కువ అవకాశం ఉన్నందున సూర్యాపేట నల్గొండ మధ్యన ఆయిల్ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు .వరి పంట వేసి ఇబ్బందులు పడవద్దని, అలాగే ఎరువులు ,యూరియా వాడకాన్ని తగ్గించాలని, డిమాండ్ ఉన్న పంటలు వేయాలని రైతులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం అత్యధికంగా ధాన్యం సేకరణ చేయడం పట్ల జిల్లా కలెక్టర్లను ప్రత్యేకించి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని అభినందించారు. వచ్చే సీజన్ నుండి అన్ని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని శుభ్రపరిచే యంత్రాలు , ధాన్యం ఆరబెట్టే యంత్రాలను ఇస్తామని ,ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం లో వీటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సాధించలేని విధంగా దాన్యం సేకరణ తెలంగాణ రాష్ట్రంలో చేయడం జరిగిందని, మే 29,2023 నాటికి రాష్ట్రంలో యాసంగిలో కేవలం 47 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్నీ కొంటె, ఈ సంవత్సరం మే 29 నాటికి 67 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని , గత సంవత్సరంతో పోలిస్తే 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువగా కొన్నామని తెలిపారు. 2023లో యాసాంగి లో ధాన్యం అమ్మిన రైతులకు 3,600 కోట్ల రూపాయలు చెల్లిస్తే, తమ ప్రభుత్వం ఈ సంవత్సరం 13250 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగిందని తెలిపారు. సన్నబియ్యం పై సుమారు 10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, గతంలో రెండు కోట్ల 87 లక్షల మందికి పది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి దొడ్డు బియ్యం అందించగా, 70!! అక్రమంగా తరలించబడిందని, తమ ప్రభుత్వం సన్న బియ్యం పండించిన రైతులకు 500 బోనస్ ఇచ్చామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కేజీల బియ్యం ఉచితంగా ఇస్తూన్నామని , అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, రానున్న రోజుల్లో బియ్యంతో పాటు, ఇతర రేషన్ సరుకులు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. రానున్న 5 సంవత్సరాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. కాలేశ్వరం లేకున్నప్పటికీ ఈ వర్షాకాలం యాసంగి లో రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందని తెలిపారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి అన్ని ప్రాజెక్టులకు ఆయకట్టు ప్లాన్ సంసిద్ధంచేసి ముందే ప్రకటిస్తామని, ఎస్సారెస్పీ లో ఒండ్రు మట్టి తొలగించడం తో పాటు ,రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులలో ఒండ్రు మట్టిని తొలగించి ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటామని, గతంలో మొదలు పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిచేస్తామని, నిధులు అవసరమైతే ప్రతిపాదనలు పంపించాలని, ఈ డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కి సంబంధించి లబ్ధిదారులను సంబంధిత శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రుల ద్వారా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలకు అర్హులను ఎంపిక చేయాలని, ఎట్టి పరిస్థితులలో నిబంధనలను ఉల్లంఘించవద్దని ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . రాజీవ్ యువ వికాసంలో బ్యాంకర్లు లబ్ధిదారుల సిబిల్ స్కోర్ ను అడగ వద్దని అన్నారు. అన్ని పథకాలను అర్హత ఉన్న వారికే ఇవ్వాలని, ఎట్టి పరిస్థితులలో అర్హత నిబంధనలను అధిగమించవద్దని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కు అదనపు గోడౌన్లు ఇవ్వాలని వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట ఫారెస్ట్ భూములాన్నిటికి తిరిగి పచ్చదనం తీసుకువచ్చేలా అవసరమైతే తన ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు ఇవ్వడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలని, రాష్ట్రం దేశంలోనే ముందుండేలా పని చేయాలని, జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి 24 గంటలు అందుబాటులో ఉండి పారదర్శకంగా పనిచేయాలని, అలసత్వాన్ని వీడాలని, అవినీతిని సహించేది లేదని, ప్రత్యేకించి రెవెన్యూ, పోలీసు శాఖల్లో ఎలాంటి అవినీతి, అక్రమాలు, లంచగొండితనం ఉండరాదని, ప్రతి పథకం నిరుపేదలకు అందుబాటులో ఉండాలని, వచ్చే సమీక్ష సమావేశాలలో సాధారణ పరిపాలనకు సంబంధించిన అంశాలపై సమీక్షి ంచడం జరుగుతుందని, గడచిన పదేళ్లలో అధికారుల అలసత్వం ,అవినీతికి ఎక్కువగా అవకాశాలు ఉండేవని, తమ ప్రభుత్వంలో వాటన్నిటిని విడనాడాలని హెచ్చరించారు .రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 12 లక్షల భూములు సాగు లో ఉన్నాయని, గతంతో పోలిస్తే ఈ సంవత్సరం రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కువగా పండించామని, ఇందుకుగాను జిల్లా కలెక్టర్ ను ఆయన అభినందించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను అన్నింటిలో ముందు ఉంచేందుకు అధికారులు ఇలాగే ముందుకు వెళ్లాలని, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కలెక్టర్లది ముఖ్య పాత్రని, సన్న బియ్యం వల్ల ప్రభుత్వానికి మంచి పేరువచ్చిందని, రాజీవ్ యువ వికాసం ద్వారా వేలాది మంది యువతకు స్వయం ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, నైపుణ్యాల అభివృద్ధి వల్ల వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. నల్గొండ జిల్లాలో ధాన్యం ఉత్పత్తి ఎక్కువగా ఉన్నందున అదనపు గోదాముల అవసరం ఉందని, అందువల్ల అదనపు గోదాములు మంజూరు చేయడమే కాకుండా, క్లస్టర్లను, ఏఈవో పోస్టుల ను మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. తన శాఖ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లా కు అత్యధికంగా 1700 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఆయన వెల్లడించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఇంకా కొంతమంది మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఈ అంశంపై దృష్టి సారించాలని, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అనర్హులు జాబితాలో లేకుండా చూసుకోవాలని, ఏలాంటి ఫిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు .ఆలేరు శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ముందుగానే ధాన్యం సేకరణ పూర్తి చేయడం వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని, అలాగే ఇరిగేషన్ పనులు నడుస్తున్నాయని తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు ఇసుక ఇచ్చేందుకు మిర్యాలగూడలో ఇసుక డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు వానకాలం పంటలపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా వానకాలం సీజన్ కు సంబంధించి విత్తనాలు, ఎరువులు సిద్ధం చేయాలని ,ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అవకతవకలకు తావు ఇవ్వకుండా చూడాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయడం సంతోషమని ,సన్న బియ్యం పై మంచి అభిప్రాయం ప్రజల్లో ఉందని, ఎంతో మంది గుడిసెల్లో నివసించే వారికి ఇల్లు రాలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు రావడం సంతోషమని అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ధాన్యం సేకరణ చివరికి వచ్చినప్పటికీ, ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని ,ఇందిరమ్మ ఇండ్లను లో క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారణ చేసుకోవాలని, రైతులు నకిలీ విత్తనాలు బారినపడకుండా దృష్టి కేంద్రీకరించాలని, పేదలకు ఇళ్లు వచ్చేలా అనర్హులకు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు . రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, వ్యవసాయంపై సూర్యాపేట జిల్లాకు సంబంధించిన వివరాలను తెలియజేయగా, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తమ తమ జిల్లాలకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సమావేశానికి వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ,కలెక్టర్లు ,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిధులు గుటకాయ స్వాహా

భువనగిరి - ప్రభాతవార్త

మారుమూల గ్రామాల ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్వాహణకు మంజూరు అయిన రూ.లక్షలు గుటకాయ స్వాహా అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మురుగు పర్చడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ పథకానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. మాతృ, పిల్లల ఆరోగ్య సంరక్షణ, పునరుత్పత్తి, అంటు వ్యాధుల నివారణకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధుల కింద ఐఈసి సామాగ్రి కొనుగోలు నిమిత్తం రూ.25 వేలు, ఇంటర్నెట్ సౌకర్యార్థం రూ.5 వేల చొప్పున ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 416 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్వాహణకు సుమారుగా రూ.1,24,80,000ల నిధులను ఇటీవల విడుదల చేసింది. ఐఈసి సామాగ్రి కింద టేబుల్స్, కుర్చీలు, ఇతర రికార్డులతో పాటు రోగులకు ఉపయోగ పడే పరికరాలను కొనుగోలు చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంతో రోగులకు మౌళిక సదుపాయాల కల్పన కోసం ఒక్కొక్క కేంద్రానికి రూ.50 వేల చొప్పున ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 416 కేంద్రాలకు రూ.3,32,80,000లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిసింది. ప్రైవేటు ఆస్పత్రులకు ధీటుగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, సబ్ సెంటర్లల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పేరిట మెరుగైన సేవలు అందించేందుకు ప్రధాన మంత్రి ఏప్రిల్ 18, 2018న ఈ పథకానికి పచ్చజెండా ఊపారు. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అధికారుల అలసత్వంతో కొన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం కేంద్రాల్లో పరికరాల కొనుగోలు చేయకపోయినా చేసినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి నిధులను దారి మల్లించినట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల నిధుల దారి మల్లింపులపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదులు వెళ్లినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఐఈసి సామాగ్రి కింద, ఇంటర్నెట్ సౌకర్యాలతో ప్రభుత్వం ఉమ్మడి నల్లగొడం జిల్లా పరిధిలోని యాదాద్రి జిల్లాలోని 99 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు రూ.29.70 లక్షలను, సూర్యాపేట జిల్లాలోని 122 కేంద్రాల నిర్వాణకు రూ.36.60 లక్షలు, నల్లగొండ జిల్లాలో 195 కేంద్రాల నిర్వాణకు గాను రూ.58.80 లక్షల చొప్పున నిధులు మంజూరు అయ్యాయి. అదే మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం నల్లగొండ జిల్లా పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్వాహణకు నల్లగొండ జిల్లాలో రూ.97.50 లక్షలు, సూర్యాపేటకు గాను రూ.61 లక్షలు, యాదాద్రి జిల్లాలో రూ.49.50 లక్షల చొప్పున ఇటీవల నిధులు విడుదల అయ్యాయి. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందిచాలని రూ.కోట్లు మంజూరు అవుతున్నా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొట్టొచ్చినట్లు కన్పిస్తుండటంతో ప్రజా ధనం దుర్వినియోదం అవుతుందే తప్పా క్షేత్ర స్థాయిలోని రోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించే లక్ష్యాలకు వైద్య సేవలు అందడం లేదని సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. కొన్ని కేంద్రాలకు పక్కా భవనాలు లేకపోయినప్పటికీ కుర్చీలు, టేబుల్స్ ఇతర పరికరాలు కొనుగోలు చేసినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి ఆ శాకా ఉన్నతాధికారులకు తప్పుడు నివేధికలు చేరవేశారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నిర్వాణకు గాను విడుదలైన నిధులపై సమగ్ర విచారణ జరిపిస్తే మరిన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు.



# రూ. రెండు లక్షలు విలువచేసే నకిలీ ఇంజన్ ఆయిల్ పట్టివేత

**రూ. 14 లక్షలు విలువచేసే టయోటా కారు సీజ్**

**నిందితుడుపై కోదాడ రూరల్ స్టేషన్లో కేసు**

**నమోదు: ఎస్పి**

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

నకిలీ ఇంజన్ ఆయిల్ తయారు చేస్తూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో అమ్ముతున్న వ్యక్తిని కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రెండు లక్షల రూపాయలు విలువచేసే నకిలీ ఇంజన్ ఆయిల్, 14 లక్షలు విలువచేసే టయోటా కారును సీజ్ చేశారు. కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో నిందితుడుపై కేసు నమోదు చేశారు. ఆయిల్ కంపెనీలలో పనిచేసిన అనుభవంతో సొంతంగా నకిలీ ఆయిల్ వ్యాపారం నిందితుడు మొదలుపెట్టాడు. కేసుకు సంబంధించి వివరాలను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడకు చెందిన కాకాని నాగ వెంకటేశ్వరరావు విజయవాడలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా అండ్ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివాడు. 1998 నుండి విజయవాడలోని లూబ్రికేంట్స్ ఇంజన్ ఆయిల్ కంపెనీలో ల్యాబ్ టెక్నీషియన్ గా ఉద్యోగం చేశాడు. ఇంజన్ ఆయిల్ తయారీలో అనుభవం సాధించాడు. సులభంగా డబ్బులు సంపాదించాలని అనుకున్నాడు. నకిలీ ఇంజన్ ఆయిల్ తీసుకొచ్చి, తయారుచేసి మంచి కంపెనీ స్టిక్కర్లు అతికించి అమ్మాలని ఆలోచన చేసి వ్యాపారం ప్రారంభించాడు. బైక్ మెకానిక్స్ కు తక్కువ ధరకు సరఫరా చేయాలని ఆలోచనతో కలకత్తా నుండి కాస్టల్, ప్రో హోండా, హీరో, సర్వో, బజాజ్ డిటిఎస్ తదితర స్టిక్కర్స్ ,లేబుల్స్, ప్లాస్టిక్ టిన్స్ తెప్పించి విజయవాడలో దొరికే మడ్డి ఆయిల్ ఫిల్టర్ చేసి వారి వద్ద నుండి నకిలీ ఇంజన్ ఆయిల్ తక్కువ ధరకు పెద్దపెద్ద



డ్రమ్ములు కొనుగోలు చేసి విజయవాడలో తన ఇంటి వద్దనే లీటర్ ప్లాస్టిక్ బాటిల్స్ లో నకిలీ ఇంజన్ ఆయిల్ నింపి క్యాప్స్ సీల్ చేసి కలకత్తా నుండి తెచ్చిన మంచి కంపెనీల లేబుల్స్ అతికించాడు. ఆ తర్వాత ఐరన్ బాక్స్ తో ఇస్త్రీ చేసి కంపెనీ బాటిల్స్ ఏ విధంగా ఉంటాయో ఆ విధంగా తయారు చేసి 20 లీటర్ బాటిల్స్ కలిపి ఒక కాటన్ లో ట్యాగ్ చేసి, బజాజ్ డిటిఎస్ 10 లీటర్ల బాటిల్స్ కలిపి ఒక కాటన్ లో ప్యాక్ చేసి దుకాణాల వారికి అమ్ముతే అనుమానం వస్తుందని ఉద్దేశంతో బైక్ మెకానిక్స్ గుర్తుపట్టని విధంగా లీటర్ బాటిల్ 200 రూపాయలు చొప్పున అమ్ముతూ బైక్ మెకానిక్స్ ను మోసం చేశాడని ఎస్పీ తెలిపారు. 2009 వరకు ఈ వ్యాపారం చేశాడు. 2007 సంవత్సరంలో విజయవాడలో తన ఇంట్లో నకిలీ ఇంజన్ ఆయిల్ బాటిల్స్ లో నింపుతుండగా విజయవాడ వన్ టౌన్ పోలీస్ లు పట్టుకొని కేసు నమోదు చేశారు. రెండు రోజులు జైల్లో ఉన్నాడు. ఆ తర్వాత వ్యాపారం బంద్ చేసి అగ్రిగోల్డ్ సంస్థలో మార్కెటింగ్ ఉద్యోగము లో చేరి 2017 వరకు పని చేశాడు. సదరు సంస్థ మూసివేయడంతో తిరిగి నకిలీ ఇంజన్ ఆయిల్ తయారు చేసి డబ్బులు సంపాదించాలని కలకత్తా నుండి మంచి కంపెనీ కలిగిన స్టిక్కర్స్ లేబుల్స్ ప్లాస్టిక్ టిన్స్ తెచ్చి గత కొన్ని మాసాలుగా నకిలీ ఇంజన్ ఆయిల్ ను లీటరు 80 రూపాయల చొప్పున విజయవాడ నుండి తెచ్చి డ్రమ్స్ లో ఉన్న నకిలీ ఆయిల్ లీటర్ బాటిల్స్ లో నింపి కారులో తీసుకొని లీటరు 200 రూపాయలు చొప్పున సూర్యాపేట జిల్లా ప్రాంతంలో అమ్మాడు. నేరేడుచర్ల, మిర్యాలగూడ బైక్ మెకానిక్స్ కు అమ్మాడు. ఆరు కంపెనీలకు చెందిన నకిలీ ఇంజన్ ఆయిల్ బాటిల్స్ ను 20 కాటన్ బాక్స్ లలో వేసుకొని టయోటా రోమియో కారులో వెళ్తుండగా శుక్రవారం కోదాడ మండలం రామాపురం క్రాస్ రోడ్ వద్ద జిల్లా సిసిఎస్ పోలీసులు, కోదాడ రూరల్ పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నారు. సిసిఎస్ సిఐ శివ, సిబ్బంది, కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, సిబ్బంది పట్టుకున్నారు. నిందితుడు నుండి రెండు లక్షల రూపాయలు విలువ చేసే నకిలీ ఇంజన్ ఆయిల్ 14 లక్షలు విలువ చేసే టయోటా కారు స్వాధీనం చేసుకున్నారు. క్యాస్టల్ 10 కాటన్స్, ప్రో హోండా మూడు కాటన్స్, హీరో రెండు కాటన్స్, సర్వో 9 కాటన్స్, క్యాస్ట్రాల్ ఒరిజినల్ బాక్స్ 18 కాటన్స్, బజాజ్ డిటి ఎనిమిది కాటన్స్ మొత్తం 50 కాటన్స్ స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు ఖాళీ టిన్స్ 150, స్టిక్కర్స్ బజాజ్ ఉపయోగించనివి 9, బజాజ్ స్టిక్కర్స్ ఉపయోగించినవి 6, కవర్ సీల్స్ రెండు, టిన్ క్యాప్స్ 150, ఐరన్ బాక్స్ ఒకటి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు కాకాని నాగ వెంకటేశ్వరరావు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎంతో చాకచక్యంతో నకిలీ ఇంజన్ ఆయిల్ వ్యాపారం చేస్తున్న నిందితుడిని పట్టుకున్న సిసిఎస్ పోలీసులను, కోదాడ రూరల్ పోలీసులను ఎస్పీ అభినందించారు. నకిలీ వ్యాపారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు,రిమాండ్

*నూతనకల్.. మే 30 ప్రభాతవార్త.*

ఫేస్ బుక్ ద్వారా పరిచయం ఏర్పరుచుకొని వోల్వో బస్సు డ్రైవింగ్ నేర్పించి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై సైబర్ క్రైమ్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తుంగతుర్తి సీఐ ఏ నరసింహారావు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన మాదాసు వరప్రసాద్ ఏసీ మెకానిక్ వోల్వో బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. నూతనకల్ మండలం వెంకెపల్లి గ్రామానికి చెందిన దాసరి మహేష్ తో ఫేస్బుక్ ద్వారా పరిచయం ఏర్పరచుకొని మహేష్ కు వోల్వో బస్సు డ్రైవింగ్ నేర్పించి మహేష్ తమ్ముడు సతీష్ కు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.43000 ఫోన్ పే ద్వారా వరప్రసాద్ ఖాతాలో జమ చేయించుకొని తప్పించుకు తిరుగుతున్నాడు.

దీనితో మహేష్ నూతనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సలహా మేరకు దాసరి మహేష్ ఉద్యోగం ఇప్పిస్తే మరికొంత డబ్బు ఇస్తానని నిందితుడైన వరప్రసాద్ కు చెప్పగా మాచర్ల నుండి సూర్యాపేటకు వచ్చాడు. పోలీసులు పథకం ప్రకారం నిందితున్ని కొత్త బస్టాండ్ సమీపంలో పట్టుకొని శుక్రవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

# యాదగిరిగుట్టలో వ్యక్తి ఆత్మహత్య

*యాదగిరిగుట్ట మే 30 ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట సిఐ భాస్కర్ తెలిపిన వివరణ ప్రకారం : యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరి పల్లి గ్రామానికి చెందిన పొన్నం రాములు శ్రీ/్ల లక్ష్మీ ్మనరసయ్య వయసు 39 అనే వ్యక్తి కొత్త అన్నదాన సత్రం దగ్గర ఉరి వేసుకుని చనిపోవడంతో పోలీసులకు చనిపోయిన వ్యక్తి భార్య సూసైడ్ పై వివరణ ఇచ్చిన ప్రకారం:నేను అనగా పోన్నం సుజాత జూ/్ల రాములు వయసు :30 సం ,, కులం : ముదిరాజ్ వృత్తి : కూలి శి/్ల కొత్త కాలనీ యాదగిరి పల్లి . నాకు గత 15 సంవత్సరాల క్రితం యాదగిరి పల్లి గ్రామానికి చెందిన పొన్నం లక్ష్మీ ్మ నరసయ్య రెండవ కుమారుడు అయినటువంటి పొన్నం రాములు శ్రీ/్ల లక్ష్మీ ్మనరసయ్య వయసు 39 వృత్తి : కూలి , యాదగిరి పల్లి తో పెద్దలు కుదిరిచిన వివాహం జరిపించినారు. పెళ్లి అయినప్పటి నుండి కూడా నా భర్త బాగా మద్యం సేవించి నన్ను సరిగా పట్టించుకునే వాడు కాదు. నా భర్త బాగా మధ్యానికి బానిసై త్రాగుతూ ఇంటిలోనికి ఏమి తెచ్చేవాడు కాదు బయట కూలి పనిచేసి వచ్చిన డబ్బులు మద్యం తాగి బయటనే తిని, తిరిగేవాడు. తేదీ 29/05/2025 సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో బాగా మద్యం త్రాగి వచ్చి రూములో లుంగితో ఫ్యాన్ కి ఉరి వేసుకుంటుండగా అది చూసిన నేను అరవగా చుట్టుప్రక్కల వారు వచ్చి విడిపించినారు. అందాజు రాత్రి 11 వరకు నేను తనతోనే ఉన్నాను . ఉదయం సుమారు 6 గంటలకు నిద్ర లేసి చూడగా నా భర్త కనిపించలేదు. ఎక్కడికో వెళ్లినాడని అనుకున్నాను. అందాజా 9:40 గంటల సమయంలో మా బావ కొడుకు అయినటువంటి శివకి తెలిసిన వ్యక్తి ఫోన్ చేసి మీ బాబాయ్ రాములు కొత్త అన్నదాన సత్రం దగ్గర ఉరి వేసుకుని చనిపోయినాడని చెప్పగా, ఇటి విషయం శివా వచ్చి నాకు తెలుపగా నేను మా



పాలివారం అందరం కలిసి అక్కడికి వెళ్లి చూడగా అన్నదాన సత్రం వెనుకాల ఉన్నటువంటి గ్యాస్ గోడౌన్ గ్రిల్స్ కి టెంట్ హౌస్ త్రాడుతూ ఉరి వేసుకొని మరణించినాడు. మా భర్త బాగా మధ్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెంది ఉరివేసుకొని మరణించినాడు నా భర్త మరణం పై నాకు ఎలాంటి అనుమానం లేదు అని తెలిపినట్టుగా యాదగిరిగుట్ట పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు..

# నేరాలు-దారుణాలు

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

*వలిగొండ మే 30 ప్రభాతవార్త:*



తాటి చెట్టు పై నుండి కింద పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వెల్వర్తి మొగిలి పాక గ్రామాల మధ్య శుక్రవారం చోటు చేసుకుందికి. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం వెల్వర్తి గ్రామానికి చెందిన కొమ్మగోని వెంకటేష్ (47) రోజువారి మాదిరిగా ఉదయం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాతు కాలు జారి కింద పడడంతో స్థానికులు 108 కు సమాచారం అందివ్వడంతో వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకొని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ పరీక్షి ంచి మృతి చెందినట్లు తెలిపారు.

## చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలలు జైలు శిక్ష..

*కోదాడ, మే 29, ప్రభాతవార్త:*

పట్టణానికి చెందిన అనుముల పుర కృష్ణయ్య తన కుటుంబ ఖర్చులను 2018లో మునగాల మండలం కలుకోవ గ్రామానికి చెందిన మండవ చంద్రయ్య వద్ద ఐదు లక్షలు అప్పుగా తీసుకున్నాడు. 2019 జులై 7న బాకీ తాలూకు రూ 4.9 లక్షలకు రుణదాతకు చెక్కు ఇవ్వగా అది బ్యాంకు ఖాతాలో నిలవలేక బౌన్స్ అయినది. సదురు బాదితుడు కోదాడ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు వేయగా శుక్రవారం కోర్టు నిందితున్ని దోషిగా నిర్ధారించింది. నిందితునికి ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ నెల రోజులలో రూ 4.9 లక్షలు చెల్లించవలసినదిగా తీర్పు ఇచ్చినట్లు బాధితుల తరపు న్యాయవాది శరత్ బాబు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

*అడ్డగూడూరు, మే 30 ప్రభాత వార్త:*

మండలంలోని లక్ష్మీ ్మదేవికాల్వ గ్రామంలో చిగుళ్ల వెంకన్న ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. రైతు వెంకన్న రోజు వారిగా మేతకు ఎడ్లను మేపుతుండగా సాయంత్రం వర్షం రావడంతో ట్రాన్స్ఫార్మర్స్ దగ్గరగా మేస్తున్న ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందిందని వాపోయారు. ట్రాన్స్ఫార్మర్స్ గత కొంతకాలంగా కిందికి ఉందని విద్యుత్ అధికారులు పైకి లేపలేకపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్స్ ను గుర్తించాలి కరెంటు స్థంభాలు లేకుండా గుంజలు నాటి, నేలపైన పరిచిన కరెంటు తీగలను గుర్తించి విద్యుత్ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని, రైతు వెంకన్న ఎద్దు సుమారు లక్షా ముప్పై వేలు ఉంటుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

## మంటలు అంటుకొని బస్సు దగ్ధం

*మోతె మే 30 ప్రభాత వార్త*



టైర్ పగిలి మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున మండల కేంద్రం సమీపాన సూర్యాపేట ఖమ్మం జాతీయ రహదారి వెంబడి చోటు చేసుకుంది. పద్మావతి ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు హైదరాబాదు నుంచి పాల్వంచ సింగరేణి ప్రాంతానికి వెళుతుండగా, మోతె సమీపమునకు రాగానే టైర్ పేలడంతో, మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ తప్ప బస్సులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మంటలు అంటుకోగానే డ్రైవరు బస్సులో నుంచి దూకారు. ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధమైంది

## గుండెపోటుతో విశ్రాంత టీచర్ కొప్పుల మృతి

*మునగాల మే 30 ప్రభాతవార్త*

మునగాలకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొప్పుల .నరసింహారెడ్డి (85) గుండెపోటుతో అకాల మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉపాధ్యాయుడిగా తాడువాయి గ్రామంలో14 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పనిచేయడంతో మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ వృత్తిలో పేరు పొందాడు. దీంతో మండల వ్యాప్తంగా నరసింహారెడ్డి పేరు బదులు పంతులుగారు అనే పేరుతో పిలుస్తారని శిష్యులు బంధువులు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు దేవాలయాల లో అభివృద్ధి కమిటీ లో కీలకపాత్ర పోషించారు. ఇటీవల కాలంలో నిర్మాణానికి తలపెట్టిన రిటైర్డ్ ఉపాధ్యాయుల భవన నిర్మాణానికి ముందడుగు వేశారు. ఒక లక్ష విరాళాన్ని అందించారు.ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల పలు పార్టీల నాయకులు ఉపాధ్యాయ సంఘం నాయకులు

# మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీకి సిద్ధం

**చిలుకూరు మే 30 (ప్రభాతవార్త)**
వర్షాకాల నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా జూన్ జూలై ఆగస్టు 3 నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు రేపటినుండి 30వ తేదీ వరకు ఒకేసారి సరఫరా చేయాలని ప్రభుత్వం ఆదేశించింది దీంతో జిల్లాలో పౌరసరఫరాలు రెవెన్యూ శాఖలు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఎం ఎల్ ఎస్ మండల లెవెల్ స్టాకు పాయింట్ల నుంచి రేషన్ షాపులకు బియ్యం రవాణా ప్రక్రియను ప్రారంభించారు జిల్లాలోని కోదాడ సూర్యాపేట హుజూర్నగర్ తుంగతుర్తి సబ్ డివిజన్ పరిధిలోని ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి బియ్యం సరఫరా చేస్తున్నారు అయితే మూడు నెలలకు సంబంధించి ఒకేసారి పంపి చేయడంతో సుమారు 1,78,000 క్వింటాళ్ల బియ్యం అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. వివిధ వారీగా సరఫరా,, జిల్లా వ్యాప్తంగా 610 రేషన్ షాపులు ఉండగా వాటి పరిధిలో 3,24 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి ఆయా షాపుల ద్వారా ప్రతినెల సుమారు 6,50 లక్షల క్వింటాల్బియ్యం పంపిణీ చేస్తున్నారు ఈసారి మూడు నెలలకు సంబంధించి ఒకేసారి జూన్ నెలలో ఇవ్వాలని నిర్ణయించారు ఈ నేపథ్యంలో లబ్ధిదారుల సంఖ్యకు అనుగుణంగా మొత్తం1,78,000 క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది ఒకేసారి మూడు నెలల బియ్యం తీసుకునేందుకు మూడుసార్లు బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుంది రేషన్ షాపుల్లో గరిష్ఠంగా 300 క్వింటాళ్ల బియ్యం నిల్వ చేసుకునేందుకే సామర్థ్యం ఉంటుంది ఈ నేపథ్యంలో ఒకేసారి మూడు నెల బియ్యం సరఫరా చేస్తే తగిన స్థలం ఉంటుందో లేదో అని చూడాల్సి ఉంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం,, ప్రభుత్వం మూడు నెలల బియ్యాన్ని



ఒకేసారి ఇవ్వాలని ఆదేశించింది ఇందుకు సంబంధించి సూర్యాపేట జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం సమస్యలను అధిగమించి రేషన్ షాపులకు విడతల వారీగా బియ్యం సరఫరా చేశాం లబ్ధిదారులు మూడు నెలలకు ఒకేసారి పంపిణీచేసేందుకు సివిల్ సప్లయ్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం నుంచి పంపిణీ జరగనుంది.

# ఆధునిక వ్యవసాయమే వికసిత్ కృషి సంకల్ప లక్ష్యం..

**కోదాడ, మే 29, (ప్రభాతవార్త):**
వ్యవసాయంలో ఆధునికతను జోడించి రైతు సాధికారత సాధించడమే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లక్ష్యమని భారత వరి పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస తెలిపారు. మండల పరిధిలోని గణపవరం, చిమిర్యాల గ్రామాలలో కే.వి.కే గడ్డిపల్లి ఆధ్వర్యంలో వికసిత్ సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో



ఉంచుకుని పంటల సాగులో సుస్థిరమైన పద్ధతులు, శాస్త్రీయతపై రైతు లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగా సరైన మోతాదులో మాత్రమే ఎరువులు, మందులు వినియోగించాలని సూచించారు. నేరుగా విత్తే వరి సాగులోయాజమాన్య పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో భారత వరి పరిశోధన శాస్త్రవేత్త ఎ.కిరణ్, కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్, మండల వ్యవసాయ అధికారిణి రజనీ, ఏఈఓ లు ఝాన్సీ, మహేష్,వ్యవసాయ పరిశోధకుడు డా!! కవి రాజు, సీతారాంరెడ్డి, సత్యనారాయణ, నరసింహారావు

# ఎన్ హెచ్ 65 రహదారి పై బ్రిడ్జి నిర్మించాలని నిరసన

**చిలుకూరు మే 30 (ప్రభాతవార్త)**
కోదాడ నుండి చిలుకూరు మండలం రామాపురం వివిధ గ్రామాలకు వెళ్లే విబీ, 65జాతీయ రహదారి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డిలు పూర్వ సోపాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కోరారు శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామాల ప్రజలు విబీ, 65 జాతీయ రహదారి వద్ద బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ



నిరసన తెలిపారు. అండర్ ప్రాస్ నిర్మించకపోవడంతో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు నిత్యం ఎంతోమంది ప్రజలు విద్యార్థులు కోదాడకు వెళుతుండడంతో ఈ రోడ్డు వద్ద భయపడాల్సిన పరిస్థితి వస్తుంది రాష్ట్ర రోడ్డు భవన నిర్మాణ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేయాలని వారు కోరారు. లేని పక్షంలో బ్రిడ్జి నిర్మాణం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో పాయిలి కోటేశ్వరరావు నిగిడాల వీరయ్య రాయబారపు వెంకటేశ్వర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరేణి ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చెయ్యాలి

**మునగాల మే 30 (ప్రభాతవార్త)**
కొక్కిరేణి ఎత్తిపోతల పథకం మరమ్మత్తులు చేయాలని లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల. వెంకటేశ్వరావు కోరారు. శుక్రవారం సూర్యాపేటిపారుదల సీఈ కి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొక్కిరేణి జయభారత్ లిఫ్ట్ ఇరిగేషన్ లి.30.31. అనేక ఇబ్బందులతో నడుస్తుందన్నారు. గత కొంతకాలంగా మోటార్స్. పంపులు తరచూ రిపేర్ రావడం మూలంగా కాలువ కట్టలు శిథిలావస్థలో ఉండటం వలన తూములకు షెటర్స్ లేక మొదట. రెండవ స్టేజి 1000సి సి పైపులు లీకేజీ అయితున్నయన్నారు. వాటిపై పై గల వాల్స్ జీరో సిటీ వాల్స్ లీకేజీ అవుతున్నవి తెలిపారు. దీంతో చివరి భూముల రైతులకు నీరు అందించలేక పోతున్నామన్నారు. ఈ స్కీము కొక్కిరేణి గ్రామం తో పాటు వెలిదండ. తిమ్మారెడ్డి గూడెం. చెట్ల ముకుందాపురం గ్రామాల పరిధిలో రైతుల భూములపారదల జరుగుతుందన్నారు . ఈ స్కీం లో లిప్టు రైతులతో లీకేజీ అవుతున్న నీటిని పరిశీలించడం జరిగినది. లిఫ్ట్ పూర్తి స్థాయిలో మరమ్మతులు




చేపట్టి తాగు సాగునీరు అందించాలని కోరన్నైనది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జు. ప్రభాకర్ రావు. రావులపెంట. వెంకన్న. రైతులు చినగాని సాంబయ్య. పోటు దుర్గారావు. పోటు అశోక్ కుమార్దీ. రవి. శి. బ్రహ్మం. రేఖ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2 న తాడ్వాయి లో లింగమంతుల స్వామి జాతర

**మునగాల మే 30 (ప్రభాతవార్త)**
జూన్ 2న తాడ్వాయిలో లింగమంతుల స్వామి జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త గోపిని. రామిరెడ్డి , యాదవ సోదరులు నిర్వహకులు తెలిపారు. భక్తుల సహకారంతో ఎల్ల చరిత్ర కలిగిన గురప్ప దేవాలయాన్ని పునర్ ప్రతిష్ఠాపన చేశామన్నారు. 2 ,3 తేదీల్లో గ్రామంలో పండుగ వాతావరణం లో జాతర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జూన్ 2న గురప్ప స్వామి దేవాలయం వరకు గంపల ఊరేగింపు, యలమంచమ్మ తల్లికి రాశి బోనం సమర్పణ, ఆకాశముద్ద కార్యక్రమం 3 న యలమంచమ్మ తల్లి గుడి ముందు చంద్రపట్నం మొక్కుల చెల్లింపు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో గురప్ప స్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం చేపట్టనున్న మన్నారు.

## కోదాడ వార్త




## 3 నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు

**నడిగూడెం, మే 30, (ప్రభాతవార్త):**
మండలంలో జూన్ 3 నుండి 17 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సరిత తెలిపారు. జూన్ 3న తెల్లబెల్లి, 4 న రామాపురం, 5 న చాకిరాల, శ్రీరంగాపురం,6 న సిరిపురం, నారాయణపురం గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 9న నడిగూడెం, 10 న రత్నవరం, 11న ఈకే పేట, ఈకే పేట తండా, 12న బృందావనపురం, వేణుగోపాలపురం, 13 న వల్లపురం, 16న కాగిత రామచంద్రపురం, 17న కరివిరాల, వెంకట్రాంపురం,చెన్నకేశవపురం గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జీలుగ విత్తనాల పంపిణీ ప్రారంభం

**నడిగూడెం, మే 30, (ప్రభాతవార్త):**
వానాకాలం సీజన్ కు గాను మండలంలో జీలుగ విత్తనాల పంపిణీ శుక్రవారం ప్రారంభమైంది. మండలానికి ముందుగా 150 బస్తాల జీలుగ విత్తనాలు మంజూరైనట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి దేవ ప్రసాద్ తెలిపారు. 50!! రాయితీపై విత్తనాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క రైతుకు ఒక బస్తా ఇస్తున్నట్లు తెలిపారు. 30 కేజీల బస్తా రాయితీ పోను 2137 రూపాయలు చెల్లించి పొందవచ్చు అన్నారు. విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు నడిగూడెం వ్యవసాయ పరపతి సహకార సంఘం లో అందజేసి పొందవచ్చు అన్నారు.

## ప్రమాదకరంగా వంతెన



**నడిగూడెం, మే 30, (ప్రభాతవార్త):**
చాకిరాల సాగర్ ఎడమ కాలువ 122 కిలోమీటర్ వద్ద యు టి పై ఉన్న వంతెన ప్రమాదకరంగా తయారైంది. యు టి వంతెనపై గత సంవత్సరం ఇనుప తడకలు నిర్మించారు. వంతెనకు రెండు వైపులా ఏర్పాటు చేశారు. సంవత్సరంలోపే కాల్వవైపు ఉన్న ఇనుప తడకలు దెబ్బతిన్నాయి. నిత్యము ఈ వంతెన ద్వారా ట్రాక్టర్లు ద్విచక్ర వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వంతెన ప్రమాదకరంగా ఉండడంతో ఆందోళన చెందుతున్నారు. రైతులు కూడా వ్యవసాయ పనుల నిమిత్తము ఈ వంతెన ద్వారా వెళ్లి వస్తుంటారు. సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసే లోపే వంతెనకు ఇరువైపులా రెయిలింగ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం


**నడిగూడెం, మే 30, (ప్రభాతవార్త):**
మండలంలోని నర్సరీలలో మొక్కలు పెంచి సిద్ధంగా ఉంచారు.



మండలంలో 15 గ్రామాలలో నర్సరీలను ఏర్పాటు చేసి గత నవంబర్, డిసెంబర్ మాసాల నుంచి మొక్కలు పెంచుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కల పెంపకం చేపట్టారు. కొన్ని గ్రామాలలో 8000 మొక్కలు మరికొన్ని గ్రామాలలో 14,500 మొక్కలను పెంచారు. గ్రామ జనాభాను బట్టి మొక్కల పెంపకం చేపట్టారు. వేసవిలో కూడా జాగ్రత్తలు తీసుకొని ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు మొక్కలను పెంచి నర్సరీలలో సిద్ధంగా ఉంచారు. వర్షాలు కురవగానే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వనమోత్సవ కార్యక్రమంలో మొక్కలను నాటనున్నారు. నర్సరీలలో పండ్లు, పూలు, ఔషధ మొక్కలతోపాటు నీడనిచ్చే మొక్కలను కూడా పెంచారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నాటాల్సిన మొక్కలను ముందుగానే నిర్ణయించారు. ప్రారంభోత్సవ తేదీ ఖరారు కాగానే మొక్కలు నాటడం ప్రారంభించనున్నారు.

# నేను చేసిన నేరమేంటి

### 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి సేవ చేయడమేనా



బొమ్మలరామారం, మే 30 (ప్రభాతవార్త): నేను చేసిన నేరమేంటి 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడమేనా....? అని యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్ది భగవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యుక్త వయసు నుండే ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీకి నాలుగు దశాబ్దాలుగా ఎనలేని సేవ చేశానని పార్టీ మాత్రం నన్ను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరికి టికెట్ ఇచ్చిన వారి గెలుపులో కీలక భాగస్వామ్యం అయ్యానని, గ్రామస్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన నాయకులకు వారి గెలుపుకు పని చేశానని ఆయన అన్నారు. ఒకవేళ మద్ది భగవంత రెడ్డికి అధ్యక్ష పదవి ఇవ్వకపోతే పార్టీలో చీలికలు ఏర్పడతాయని పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని నిర్మొహమాటంగా కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు. ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచన చేసి మండల కేంద్రానికి చెందిన మద్ది భగవంత రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఇస్తే గ్రామస్థాయిలో ఎక్కువ పట్టు ఉంటుందని, గత 15 సంవత్సరాలుగా మండల పార్టీ అధ్యక్ష పదవి మండల కేంద్రానికి కాక మండలంలోని ఇతర గ్రామాలకు నాయకులే అధ్యక్ష అనుభవించారని మద్ది భగవంతుడికి అధ్యక్ష పదవి వస్తే మండల కేంద్రంలో మంచి పట్టు ఉంటుందని ఎమ్మెల్యే ఎలక్షన్లో 800 పైగా పైచిలుకు ఓట్లు లీడు వచ్చిందని స్థానిక ఎలక్షన్లో కూడా ఇదే రిపీట్ అవుతుందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. రానున్న స్థానిక ఎలక్షన్లో విజయాలు సాధిస్తారని లేకపోతే స్థానిక సంస్థ ఎన్నికల్లో బోల్తాపడటం తప్పదని పలువురు కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు అధిష్టానం పునరాలోచన చేసి అధ్యక్ష పదవికి ఆటంకం లేకుండా సుముఖం చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

# జిల్లాలో పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి



ఆత్మకూరు (ఎం), మే 30 (ప్రభాతవార్త): జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 06 వ తేదీన జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కి వినతి పత్రము అందజేయనున్నట్లు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని మూసి ప్రక్షాళనకు నిధులు కేటాయించిన పనులు ప్రారంభించలేదన్నారు. భువనగిరి నుండి అడ్డగూడూరు వరకు సాగునీటి కోసం చేపట్టిన బునాది కాలువ పనులను వెంటనే పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలన్నారు. గంధమల్ల ద్వారా సాగునీటి కోసం 1984లో వర్టూరు నుండి గంధమల్ల వరకు పాదయాత్ర చేపట్టామని ఆ పోరాట ఫలితమే ఇప్పుడు మోక్షం లభించిందన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానంలో మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేసి, యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. కొండ కింద ఉన్న ఘాటు రోడ్డుని తొలగించి వ్యాపారస్తులు వ్యాపారం నిర్వహించుకునేలా చూడాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కాలేజ్ ఏర్పాటు ఏ ప్రాంతంలో జరుగుతుందో స్పష్టత ఇవ్వాలన్నారు. వెంచర్ల ఏర్పాటు కోసం సాగు భూములను ఇవ్వవద్దని, ఈ ప్రాంతంలో భూముల విలువలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిల్లా కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బ్యాంకు ప్రారంభం

బీబీనగర్, మే 30 (ప్రభాతవార్త): బీబీనగర్ మండల కేంద్రంలో యాదాద్రి కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లి. మూడవ బ్రాంచ్ ను శుక్రవారం మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పోల శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో జిల్లాలో మూడు శాఖలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గులనుకొండ రాంబాబు మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో మూడు శాఖలను నెలకొల్పి రూ.13.50 కోట్లు డిపాజిట్లు సమయకరించడం, రూ.8.50 కోట్లు అప్పులు ఇచ్చినట్లు తెలిపారు. బ్యాంకులు ప్రారంభించిన నుండి లాభాల బాటలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ పోతంశెట్టి రవీందర్, డైరెక్టర్లు గొలనుకొండ స్వప్న, దూసరి చంద్రశేఖర్, దొంతి రెడ్డి జగన్మోహన్ రెడ్డి, నర్సింగరావు, రేకల అంజయ్య, బచ్చు శ్రీనివాస్, సిబ్బంది వివేక్, రవిరాజ్ తదితరులు ఉన్నారు.



# రైతులు పండించిన పంటలకు మద్దతు ధర పెంచడం పట్ల హర్షం

### నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి రూరల్ మే 30 (ప్రభాతవార్త): రైతులు పండించే పంటలకు మద్దతు ధర పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తాడూరి బాలశంకర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో రైతుల సంక్షేమం కోసం యూరియా, డి ఏ పి సబ్సిడీ ద్వారా అందజేయడం కాక రైతులు పండించిన పంటలకు ఎలాంటి నష్టం వచ్చిన ఫసల్ బీమా అందజేస్తున్నారని, రైతుల పక్షపాతి అయిన నరేంద్ర మోడీ పాలనలో రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధర పెంచడం అట్లా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పాదరాజు ఉమా శంకర్, మాజీ కౌన్సిలర్లు ఉదయగిరి విజయకుమార్, బొర్ర రాకేష్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, పోకల ఎట్టయ్య, ఏనుగు సతీష్ రెడ్డి , బెల్లంకొండ ఉపేందర్, రైతులు తాడూరి కృష్ణయ్య, పోతంశెట్టి రమేష్, పాదం రమేష్, వల్లపు బాలనర్సింహ, శంకర్ బెల్లంకొండ సురేష్, రత్నపురం శ్రీశైలం, పట్నం కపిల్, ఎండి మహమ్మద్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, ఎదగాని సంతోష్, కొల్లూజుశ్రవణ్, కొలివేలిమ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.






# వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు స్వతంత్ర హోదా కల్పించాలి

వలిగొండ మే 30 (ప్రభాతవార్త): మండలంలోని వెల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు స్వతంత్ర హోదా కల్పించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డిప్యూటీ డి యం ఎన్ హెచ్ ఓ అంజయ్య కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా కేటాయించినప్పటికీ కేవలం ఒక్కరు మాత్రమే ఆసుపత్రిలో డ్యూటీ నిర్వహిస్తున్నారని, మరొక డాక్టర్ ను వలిగొండకు డిప్యూటేషన్ పై పంపించారన్నారు. గతంలో ఇదే రకంగా డిప్యూటేషన్ లపై పంపించడం జరిగిందని పేరుకు మాత్రమే డాక్టర్లని, వారిని వివిధ ఆస్పత్రుల చుట్టూ తిప్పుతున్నారని వెంటనే డిప్యూటేషన్లను రద్దుచేసి వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్, సిహెచ్ఓ, సీనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్వీపర్, నైట్ వాచ్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వం అధికారులు స్పందించి వెలువర్తి ఆసుపత్రి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కలుకూరి ముత్యాలు, వేముల అమరేందర్, నాయకులు వేముల నాగరాజు, మచ్చ భాస్కర్ తదితరులు ఉన్నారు.



# నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణ

అడ్డగూడూరు, మే 30 (ప్రభాత వార్త): అడ్డగూడూరు మండల నూతన ఎస్ఐగా వెంకట్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రత పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఇక్కడ ఇప్పటివరకు పనిచేసిన ఎస్సై నాగరాజు మీర్ పేటకు బదిలీ పై వెళ్లారు. పోలీస్ సిబ్బంది, పలు మండల పార్టీ నాయకులు నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు, గత ఎస్ఐకి వీడ్కోలు పలికారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

బీబీనగర్, మే30 (ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ రైతులు పండించే 14 రకాల ధాన్యాలపై మద్దతు ధర లు పెంచినందుకు గాను మండల కేంద్రంలో మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గాదె లింగారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, మండల అధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆకుల అఖిల్, మోతె కుమార్, భాష బోయిన ప్రవీణ్, బసవయ్య, మహిళా నాయకురాలు రాంపల్లి రేణుక, గిరిజన మోర్చా నాయకుడు బాలు నాయక్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం జోలికొస్తే ప్రపంచపటంలో పాకిస్తాన్ ఉండదు..

## ..బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి



**చండూరు,30మే.ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్‌లో వీరోచిన పోరాటపటిమతో పరాక్రమాన్ని చూపిన భారత సైన్యానికి మద్దతుగా చండూరు మున్సిపల్ కేంద్రంలో జాతీయపతాకాలతో బిజెపి చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి హాజరై జాతీయజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. స్థానిక హైస్కూల్ గ్రౌండ్ నుండి మొదలైన ర్యాలీ పురవీధులగుండా మెయిన్ సెంటర్ వరకుసాగింది. అనంతరం తిరంగా ర్యాలీని ఉద్దేశించి వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో సింధూరం కోల్పోయిన ఆడబిడ్డలతోపాటు దేశ పౌరుల గుండెల్లో ధైర్యం, స్థైర్యాన్ని నింపేందుకు భారత ప్రధాని నరేంద్రమోదీజీ మొదలుపెట్టిన ఆపరేషన్ సింధూర్ కొనసాగుతూనే ఉంటుందని, మరోసారి దేశంలో ఉగ్రవాదులు దాడులు జరపాలంటే గజగజ వణికేలా ధీటైన సమాధానం చెప్పిన భారత త్రివిధ ధళాలకు జాతీయవాదులందరి తరుపున వందనాలు తెలిపారు. భారత కల్నల్ సోఫియా ఖురేష్, వ్యోమికాసింగ్ నాయకత్వంలో పాకిస్తాన్ ప్రధాన అణు స్థావరాలను, ఉగ్రవాద స్థావరాలను తుత్తునియలు చేసి, భారత సైనికులశక్తి ప్రపంచానికి చాటిచెప్పారని, వారి సేవలకు దేశమంతా ఋణపడి ఉంటుందని అన్నారు. మరోసారి ఇలాంటి ఉగ్రకలాపాలకు పునరావృతమైతే ప్రపంచపటంలో పాకిస్తాన్ ఉండదని తీవ్రంగా హెచ్చరించారు. దేశప్రజలంతా ముక్తకంఠంతో నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరుస్తుంటే దేశంలో కొందరు వేర్పాటువాదులు, ఎ ాకిస్తాన్ ప్రేమికులు జీర్ణించుకోలేక వాగుతున్నారని విమర్శించారు. కార్యక్రమం అనంతరం భారత్‌మాతాకీ జై నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, సీనియర్ నాయకులు మేకల నుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, సముద్రాల వెంకన్న, బొబ్బల వెంకట్రామ్‌రెడ్డి, పేర్ల గణేష్, ఏనుగు వెంకట్‌రెడ్డి, రావిరాల శ్రీను, మాదగోని నాగార్జున, ఇరిగి ఆంజనేయులు, బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శులు పడసబోయిన సోమశంకర్, భూతరాజు స్వామి, చెనగాని శేఖర్, వరికుప్పల యాదగిరి, జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, దాసరి శంకర్, చిట్టిప్రోలు వెంకటేశం, పల్లెగోని చంద్రమౌళి, మంచుకొండ సాగర్, సామ వెంకట్‌రెడ్డి, తోకల రవీందర్, చెరిపల్లి కృష్ణ, సామ రఘుమారెడ్డి, భూతరాజు శివ, దోటి హరికృష్ణ, ముష్టిపల్లి జీవన్, రాజు, తిరందాసు నర్సింహ, రావిరాల ఓంకారం, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్



**మరిపెడ,మే30,ప్రభాతవార్త:** పేదోళ్ల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటిలోని ఆడిటోరియంలో చిన్నగూడూరు, మరిపెడ మండలాలకు చెందిన 77మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 250మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, 100మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిపెడ మండలంలో 900మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని వారు 600చదరపు గజాల లోపు ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.5లక్షలు వెచ్చించి ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. వానాకాల సీజన్‌లో నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చేనెల 3నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా ఇసుక రవాణా చేయడం జరుగుతుందన్నారు. భూభారతి ద్వారా నిజమైన రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేకపోయినా ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, వెంకటరెడ్డి, రవినాయక్, ఐలమల్లు, దశరథం, అప్సర్, తహశీల్దారు కె.కృష్ణవేణి, ఎంపిడివో విజయ, ఎంఈవో అనితాదేవి, ఆర్.ఐ శరత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వేసవి కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా పూర్తి

## -విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్



**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:** వేసవి కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేసినట్లు జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెల నుండి వేసవి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవడం వలన విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించామని తెలిపారు. లోడ్ పెరిగే అవకాశం ఉన్న చోట్ల మన్నెగూడెం సబ్‌స్టేషన్, గంగారం, బొమ్మకల్, ఉప్పరిగూడెం ప్రాంతాల్లో ఐదు కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లను నెలకొల్పామన్నారు.

ఎల్లంపేట, డోర్నకల్ ప్రాంతాల్లో 5ఎంవిఏ నుండి 8ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్‌ల సామర్థ్యం పెంచడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 244కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేశామని, 119ట్రాన్స్‌ఫార్మర్‌ల సామర్థ్యం పెంచామని తద్వారా ఓవర్‌లోడ్ ఇబ్బంది లేకుండా చేశామన్నారు. మహబూబాబాద్ టౌన్, రూరల్, డోర్నకల్, కొత్తపేట, కేసముద్రం, కురవి, మరిపెడ, తొర్రూరులో ఓవర్‌లోడ్ తగ్గించగలిగామన్నారు.

ఇది వరకు 33/11కెవి సబ్‌స్టేషన్‌లలో ఒకే విసిబిపై 2అంతకంటే ఎక్కువ సంఖ్యలో గల 11కెవి ఫీడర్లు ఉండేవన్నారు. ఎక్కడైతే వోల్టేజ్‌కు అనుగుణంగా హెచ్చుతగ్గులు లేకుండా ఉండడానికి లైన్‌లలో 55, 600కెవిఎఆర్ కెపాసిటర్ బ్యాంకులు క్షేత్రస్థాయిలో పెట్టడం జరిగిందని, అలాగే 33/11కెవి సబ్‌స్టేషన్‌లలో 12, 1ఎంవిఏఆర్ కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి వలన విద్యుత్ సరఫరాలో లైన్‌లు ఓవర్‌లోడ్ కాకుండా నియంత్రిస్తున్నామన్నారు. ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకొని పూర్తిగా వేసవికి సమాయత్తం అయినందున ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ప్రతి ఒక్కఉద్యోగి నిబద్ధతతో పనిచేయడం వలనే విజయవంతమైందన్నారు. వారి వెంట విద్యుత్‌శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.




## మండలంలో శానిటేషన్ పనులపై ఎంపీఓ ఆకస్మిక తనిఖీ



**మునుగోడు మే 30 ప్రభాత వార్త** మండలంలోని కోరటికల్, రావిగూడెం, చోల్లేడు గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ పనులు, కంపోస్ట్ తయారీ, నర్సరీ, పల్లె ప్రకృతి వనాల నిర్వహణపై మండల ఎంపీఓ కె. స్వరూపారాణి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. చోల్లేడు గ్రామంలోని కంపోస్ట్ షెడ్‌ను సందర్శించి, అక్కడ తయారైన సేంద్రియ ఎరువును మాజీ సర్పంచ్ జనిగల మహేశ్వరీ సైదులు ద్వారా కొనుగోలు చేయించారు. ఇది గ్రామాల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సమర్థంగా వినియోగించి, రైతులకు ఉపయోగపడే మార్గంగా అభివృద్ధి చేస్తున్న దానికి నిదర్శనంగా ఉంది. తదనంతరం మునుగోడు గ్రామ పంచాయతీ , ఊకొండి గ్రామ పంచాయతీలో శానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపీఓ, అక్కడి కార్యాచరణపై పలు సూచనలు చేశారు. గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడానికి గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేయాలంటూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, వివిధ గ్రామాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో రక్తదానం చేసి ప్రాణాలను రక్షించండి



**మునుగోడు మే 30 ప్రభాత వార్త** ఆపద సమయంలో రక్తదానం చేసి ప్రాణాలను రక్షించండి అని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తూ ప్రజలకు నిలువెత్తిన మద్దతుగా నిలుస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, జూన్ 1వ తేదీ (ఆదివారం) ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా యువత, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని, తమ రక్తదానంతో ప్రాణాలను కాపాడే మహత్తర మానవతా సేవలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమ పాత్రను నిర్వర్తించాలని, సమాజ సేవకు ప్రతి ఒక్కరు ముందుండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ జన్మదిన వేడుకలు

**మహముత్తారం, మే 30, ప్రభాతవార్త** మహాముత్తారం మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 56 వ జన్మ దినోత్సవ వేడుకలు మహాముత్తారం లో ఘనంగా నిర్వహించారు... స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్లో, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రోగులకు, పడ్లు పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ధరం సోత్ సుజాత, జాటోత్ వంశీరాజ్, కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్, ముక్కెర రాజమల్లుగౌడ్, మహ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు, లింగమల్ల రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు, రవీందర్, మోత్కూరి రవి, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, మధుకర్ తాటి లచ్చయ్య గౌడ్, ఓలపు శంకరయ్య, తాటి పోశయ్య, చిడం బాపు, నూకల రవి, భాస్కర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, రామగిరి రాజయ్య, పుట్టపాక వీరాస్వామి, మాజీ వార్డ్ మెంబర్ తిరుపతి,, రజాకర్ మారపాక రాజేంద్రప్రసాద్, కొండ గొర్ల అశోక్, మంతెన వెంకటేష్, వావిళ్ళ రవీందర్, గుండాల మహేందర్, పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ



నార్కట్పల్లి ప్రభాతవార్త మే 30

మనం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిత్యం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు గురిజ అశోక్ స్వామి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సంస్థ లో మెదటిసారి అన్నదానం చెపియడం చాలా సంతోషంగా అనిపిస్తుంది అని, భగవంతుడి రూపం ఆశీస్సులు ఏమైనా ఉన్నాయి అంటే అవి ఎదుటి వారి ఆకలీ తీర్చటం లోనే ఆనందం ఉన్నది అని అశోక్ స్వామి తెలిపారు. మనం సంస్థ వ్యవస్థాపకులు నాగరాజు 273 రోజుల నుంచి నిర్వహించడం ఎంతో గొప్పదాయకమని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య చిలుక రాములు గుంటూరి ఈశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎక్కపల్లి లక్ష్మణ్ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండి. సాహెబ్ హుస్సేన్ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో ఎమ్మెల్యే గా ఎన్నికై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా, మంత్రిగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే కార్యక్రమంలో ముందుండి సిఎం రేవంత్ రెడ్డి ఏఐసిసి పెద్దలకు నచ్చిన వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏలే మధు సూదన్, సోహెల్, సదయ్య, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, బొంగొని రాజ య్య, కొమురయ్య, తాండ్ర లక్ష్మణ్, కార్తీక్,గూడేపుసమ్మయ్య పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండపు చరణ్ పటేల్, బాలసాని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వారు మంత్రి శ్రీధర్ బాబును అభినందించారు. మంత్రి శ్రీధర్ బాబు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోడేటి బిక్షపతి, కొండపాక మనీష్, మార్కెట్ డైరెక్టర్ మిల్కూరు శ్రీనివాస్, మాట్ల రవీందర్, పెరుమాండ్ల పరుశరాములు, విష్ణుదాసు వంశీధర్ రావు, ఆడపు శ్రీకాంత్, ధర్మల శ్రీకాంత్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు తరలిరండి




చిట్యాల, మే 30, ప్రభాతవార్త

హైదరాబాద్ జలవిహార్ లో శనివారం జరగనున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభ కు జర్నలిస్టు సమాజం స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజె హెచ్ 143 నల్లగొండ జిల్లా కార్యదర్శి మూడ వేణు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ టీజెఎఫ్ ఆవిర్భవ్నిచి ఈనెల 31తో 25 సంవత్సరాలను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రజితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లో జలవిహార్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. 2001 మే నెలలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆవిర్భవించింద న్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో టిజేఎఫ్ ముందు వరుసలో నిలబడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిందన్నారు.

## సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



నార్కట్పల్లి ప్రభాతవార్త మే 30

నార్కట్పల్లి మండల కేంద్రంలోని 13వ వార్డులో గత ప్రభుత్వం సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి వదిలిపెట్టగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేముల వీరేశం ఆధ్వర్యంలో 35 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది వార్డు సభ్యులు వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు వదిలిపెట్టిన పనులన్నీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కడ చిన్న వీధులు కూడా లేకుండా సిసి రోడ్ల పనులకు అనుమతి ఇవ్వడంతో నేడు నార్కట్పల్లి 13వ వార్డు లోని సిసి రోడ్లు వేయడం పూర్తయిన తర్వాత నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో ప్రారంభించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ మట్టిపల్లి శ్రీనివాస్ రాజు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు

## రేషన్ కార్డుల కొరకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

కట్టంగూర్, మే 30, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేపట్టిన కొత్త రేషన్ కార్డ్ ప్రక్రియలో రేషన్ కార్డ్ కొరకు, రేషన్ కార్డ్ ఉండి కార్డులో పిల్లల పేర్లు లేని వారు చేర్పుల కొరకు మీ దగ్గరలో ఉన్నటువంటి మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డ్ పొందాలని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి కట్టంగూరు మండలం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మేర శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలు కెసిఆర్ అధికారంలో ఉండి ఏ ఒక్క నిరుపేదకు కూడా రేషన్ కార్డ్ ఇవ్వకుండా నిరుపేదలను అన్ని విధాలుగా మోసం చేసిందని విమర్శించారు. నిరుపేదల బాధలు తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క నిరుపేదకు రేషన్ కార్డు ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో ఈ ప్రక్రియను చేపట్టి పరులందరికీ కార్డులు అందజేయనున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వివిధ గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




# మాదిగ సామజిక వర్గలో మంత్రి పదవికి అర్హులు వేముల

ప్రభాతవార్త కేతపల్లి మే 30



కేతపల్లి మండపత్రిక సమావేశంలో బొస్క ప్రసాద్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర మంత్రుత్వ శాఖ విస్తరణలో నకిరేకల్ శాసనసభ సభ్యులు వేముల వీరేశంకి మంత్రి శాఖ ని కట్టబెట్టాలనిఅన్నారు, రెండు పర్యాయాలుగా శాసనసభ సభ్యులుగా ఎన్నికై తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ తరఫున అత్యధిక మెజార్టీ తెచ్చుకున్న వ్యక్తిగా ప్రజలకు దగ్గర ఉండి అహర్నిశలు ప్రజల అవసరాలకు తోడ్పాటునందిస్తున్న ప్రజల మనిషి వేముల వీరేశం అన్నారు,కరోనా కష్టకాలంలో ప్రభుత్వంవిఫలమైనప్పుడు నియోజకవర్గ ప్రజలను ఆదుకొని తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మృత్యుంజయుడుగా నిలిచిన వ్యక్తి,ఉద్దీపన అనే విద్యా సంస్థ ద్వారా పేద ప్రజలను చేరదీసి ఆంగ్ల భాషలో ఉచ్చిత విద్యనందిస్తున్న ఏకైక ఎమ్మెల్యే ఇలాంటి వ్యక్తి మా మాదిగ సామాజిక వర్గంలో పుట్టడం మాకు ఎంతో సంతోషమని అన్నారు,సుదీర్ఘకాలం నుండి అనిచివేతకు గురైన మాదిగ కులానికి రాష్ట్ర జనాభాలో 9 శాతం ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సామాజిక న్యాయం జరుగుద్దని ఆశించిన ప్రజల అదృష్ట మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిందన్నారు,మంత్రిత్వ శాఖలో నకిరేకల్ నియోజకవర్గం శాసనసభ్యులు వేముల వీరేశంకి మంత్రి వర్గ విస్తరణలో చోటి ఇవ్వాలని చెరుకుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొస్క ప్రసాద్ అన్నారు, ఈ కార్యక్రమంలో కేతపల్లి మండల ప్రజలు, మాదిగ సామాజిక వర్గ యూత్ అసోసియేషన్లు, అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కార్యవర్గం పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ ఘన స్వాగతం పలికాలి

చిట్యాల మే 30 ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డును తీసుకొని తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా వరంగల్ లో ఆయనకు ఘన స్వాగతం పలకాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ మాదిగ పిలుపునిచ్చారు. మాదిగల ఆత్మగౌరవం కాపాడడం కోసం, వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఈ సందర్భంగా మాదిగలు అందరూ అధిక సంఖ్యలో హాజరై మందకృష్ణ మాదిగ కు స్వాగతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



చిట్యాల, మే 30, ప్రభాతవార్త

14 పంటలకు కేంద్రం మద్దతు ధరలు పెంచడంపై హర్షిస్తూ చిట్యాల మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ రైతు యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేయడం కోసమే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, కార్యదర్శి మాస శ్రీనివాస్, చిక్నిలమెట్ల అశోక్, కన్నెబోయిన మహలింగం యాదవ్, పల్లె వెంకన్న గౌడ్, పాపని వాసుదేవ్, గంజి గోవర్ధన్, జయారపు రామకృష్ణ, కందటి చంద్రారెడ్డి, కంచర్ల శంకర్ రెడ్డి, పాలకూర వెంకటేష్, దామరోజు నాగరాజు, కాశిగుండ్ల రాహుల్, మేడి పరుశురాం తదితరులు ఉన్నారు.


# ప్రతిష్ట ఉత్సవములకు సిద్ధమైన నూతన దేవాలయం

## కందిబండలో 1వ తేది నుంచి 5 వరకు

## శ్రీచెన్నకేశవస్వామి ప్రతిష్ట ఉత్సవములు

మేళ్లచెరువు మే 30 ప్రభాతవార్త





మండలంలోని కందిబండ గ్రామ ంలో నూతనంగా నిర్మించిన శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో పునః ప్రతిష్ట ఉత్సవములు, నాభిశిల, బొడ్రాయి పునఃప్రతిష్ట మహోత్సములు జూన్ 1వ తేది ఆదివారం నుంచి 5వ తేది గురువారం వరకు భారీస్థాయిలో నిర్వహించేందుకు కందిబండ చెన్నకేశవ డెవలప్‌మెంట్ సొసైటి వారు మరియు నాభిశిల, బొడ్రాయి ప్రతిష్ట కెసిడిఎస్ కమిటి వారు భారీ ఏర్పాట్లను సిద్ధం చేసి ఆలయ ప్రాంగణమును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జూన్ 1వ తేది అంకురారోహణ, 2వ తేది అగ్నివ ్ధనం, విశేష హోమములు, పంచ ్గవ ్యాదివాసం, అష్టకలశ స్నపన, సుదర్శన జా ్వలార్చన, 3న జలబిందెల గ్రామోత్సవం, క్షీరా దివాసం, జలాదివాసం, దాతా దిమూల దైవత్యహోమం , 4న గ్రామోత్సవం, సుదర్శన హో మం , మహా శాంతిహోమం, ఊం జలసేవ, 5న దేవా లయ పునః ప్రతిష్ట మహోత్సవం, మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేకం, మహా అన్నసంతర్పణ, శాంతి కళ్యాణ మహోత్సవంతోపాటు భజన కోలాటముల పోటీ లు, ముగ్గుల పోటీలు, జానపద పాటల పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, వైస్ ఎంపిపి, మాజీ సర్పంచ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి సారథ్యంలో గ్రామంలో అన్ని పుర వీధులకు వీధిలైట్లు, పురవీధుల మరమ్మతులు, మురికి కాలువల నిర్మా ణములు, మంచినీటి సరఫరా ఏర్పాట్లు ఇంకా అనేక అభివృద్ధి కార్య క్రమాలను భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రజలంతా పాల్గొని స్వామివారి అమ్మవారి అనుగ్రహం పొందాలని కార్యక్రమాల నిర్వాహకులు కోరారు.

---

## బక్రీద్ పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

నల్గొండ. ప్రభాతవార్త ..మే .30

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను సోదర భావంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో మత పెద్దలతో నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే బక్రీద్ పండగ పర్వది నాన్ని శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు.ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో పీస్ కమిటీ సభ్యులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని మతాల వారిని సమన్వయం చేసుకుంటూ ముందుకు నడపడం అభినందనీయం అని అన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ ఇతర జిల్లాలకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి జిల్లా పరిధిలో పోలీస్ శాఖ పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇతరులు ఎవరు అట్టి వాహనాలను ఆపరాదని, ఆపి చట్టాన్ని చేతుల్లో తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తే ప్రమాదం ఉంటుందని కాబట్టి వివిధ వర్గాల మత పెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.ప్రధానంగా జిల్లాలో ఏ చిన్న సంఘటన జరిగినా ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం ద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ 24/7 నిఘా పెట్టిందని తెలిపారు.అదేవిధంగా సభలు, సమావేశాలు, ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. త్వరలో మున్సిపల్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ తదితర శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ శాంతి సంఘ సమావేశంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య ఎస్ఐ లు గోపాల్ రావు, శంకర్, జయకర్, వివిధ కులాల మత పెద్దలు హఫీస్ ఖాన్, గోలి మధుసూదన్ రెడ్డి, హాశం, అహ్మద్ కలీం, బండారు ప్రసాద్, క్రిస్టోఫర్, శౌరయ్య, ఎలిజల నరసింహ, కౌన్సిలర్లు సమద్, బషీర్, అమీర్, అభిమన్యు శ్రీను, బాబా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

---

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ కు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

హాలియా, ప్రభాతవార్త మే 30:



మే 26 న మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ ఎంపికలో ఆకాంక్ష ఉన్నత పా ఠశాల విద్యార్థి ఆర్.పవన్ కుమార్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి జూన్ 1 నుంచి జింఖానా గ్రౌండ్, హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటి ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

---

## కనీస మద్దతు ధరలు అన్నదాతకు తీవ్ర నిరాశను మిగిల్చాయి

హాలియా, ప్రభాతవార్త, మే 30:

ఇటీవల కేంద్ర ప్రభుత్వం 2025 26 వానకాలం సీజన్ కు 14 పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధరలు తెలంగాణ అన్నదాత కి తీవ్ర నిరాశని మిగిల్చాయి అని ఏ. కె. ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నారు. అని, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకి అండగా జాతీయ వ్యవసాయ ఖర్చుల, ధరల కమిషన్ కి సిఫారస్సు చేసిన కనీస మద్దతు ధరలను ప్రకటించని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లోని రేవంత్ రెడ్డి సారద్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం వరి కి రూ.3000, పత్తి కి 8,121, మొక్క జొన్న కి 2,900, వేరుశేనగకి 8,000, కందులకి 9,200 ఇలా అన్ని పంటలకి కనీస మద్దతు ధరలను సిపార్సు చేసినది కాని కేంద్ర ప్రభుత్వం వాటిని ఏమి పట్టించుకోకుండా కేవలం వరి కి మద్దతు ధరను రూ.69 పెంచి 2,369 చేసినది అని అన్ని పంటలపైన నామామాత్రపు ధరలను ప్రకటించి మరొకసారి వ్యవసాయ రంగం పై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న తన వైఖరిని విధానాని చాటి చెప్పింది చేశారు. 9 ప్రస్తుతం వ్యవసాయ ఖర్చులు చాలా పెరిగాయి అని కూలీలు, విత్తనాలు,యంత్రాలు, పురుగుల మందులు, ఎరువుల మందులు ప్రతి యెడు 20 శాతం ఖర్చులు పెరుగుతున్నాయి కావున రైతులకి మేలు చేసే విధంగా ప్రభుత్వ పాలసీలు ఉండాలని కోరారు.

---

## నల్లగొండ వార్త

## ఎస్సై కి మున్నూరు కాపు సంఘం నేతలు సన్మానం

నిడమనూరు ప్రభాతవార్త మే 30



నిడమనూరు మండలంలో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఉప్పు సురేష్ ను శుక్రవారం మున్నూరు కాపు సంఘం మండల నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై ఉప్పు సురేష్ ను మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కలకోటి కొండల్, ప్రధాన కార్యదర్శి జల్ల పల్లి బాలకోటి, గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, ఉపాధ్యక్షులు బండారు సైదయ్య, గౌరవ సలహాదారు లు సంకురి రాంబాబు నాయుడు, మండల కోఆర్డినేటర్ బత్తుల సూరయ్య, సహాయ కార్యదర్శి తిరుపతిరావు, ప్రచార కార్యదర్శి కొత్తపల్లి యాదగిరి, ఆవుల నరేందర్, కొండారు చంద్రశేఖర్ సలాది నాగయ్య, శంకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

మేళ్లచెరువు మే 30 ప్రభాతవార్త



స్థానిక దుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామిఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంక టేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషే కములు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసు దేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతులంతా భూసార పరీక్షలు చేయించాలి

మేళ్లచెరువు మే 30 ప్రభాతవార్త

స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయాధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ రైతులంతా తమ తమభూములకు భూసార పరీక్షలు చేయించాలని, భూసార పరీక్షలు భూములకు, పంటలకు, రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు. భూముల పోషక సామర్థ్యంను రైతులు తెలుసుకోవడం వల్ల మంచి దిగుబడులు ఇచ్చే పంటలను పండించే అవకాశం ఉంటుందని, భూమిలోతగు నిష్పత్తిలో పోషకాలు లేనపుడు భూసార పరీక్షల ద్వా రా భూమిలో ఎలాంటి పోషకాలు తగ్గాయో తెలుసుకొని వాటిని మాత్రమే భూమికి అందించే అవకాశం ఉంటుందని, భూమిలోని మట్టి పరీక్షలలో ఆమ్ల, క్షార సూ చిక లవణాల స్థాయి సేంద్రీయ కర్బనం, భాస్వరం, పొటాషియం ఇంకా అనేక పోషకాలు ఏఏ నిష్పత్తిలో ఏ స్థాయిలో ఉన్నాయనే విషయం భూసార పరీక్షల ద్వా రా తెలుస్తుందని, దీనివల్ల పైరుకు అవసరమైన ఎరువులను సరైన మోతాదులో వాడవచ్చని, భూమి మట్టి పరీక్షల ఆధారంగా ఆమ్లగుణం భూములను సున్నంతో, క్షారగుణం ఉన్న భూములను జిప్సంతో బాగు చేసుకోవచ్చని అన్నారు. ఎరువులు, పురుగు మందుల వాడకంను తగ్గించి అధిక దిగుబడులను సాధించేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కూతురు పుట్టినరోజు వేడుకల్లో నిరుపేదలకు ఆర్థిక సాయం

### ...గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు

చండూరు,30మే.ప్రభాతవార్త: రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులను పంపిణి చేయాలని లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శుక్రవారం తన కూతురు శృతి పుట్టినరోజు సందర్భంగా స్థానిక గాంధీజీ విద్యాసంస్థలయందు 18వనెల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.నిరుపేదలసమక్షంలో కేక్‌కట్‌చేసి తన కుటుంబసభ్యులతో నిత్యావసర సరుకులు అందించారు.నిరుపేద మహిళలందరికీ



కోడి శ్రీనివాసులు నిత్యావసర సరుకులు అందిచడమేకాకుండా ఈ నెల తన కూతురి పుట్టిరోజు వేడుకలను మాతో జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని, వారంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతోఉండాలని సరుకులు అందుకున్నవారు ఆశీర్వదించారు. ఎన్నారై జూలూరు జగదీష్ శివాని,జూలూరు కృష్ణయ్య,పద్మ దంపతులు గాంధీజీ ఫౌండేషన్ సభ్యులందరికీ చీరలను అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి



శ్రీకారం చుట్టామని,భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు మా గాంధీజి ఫౌండేషన్ తీసుకు వస్తుందని తెలిపారు.తాము ఉన్నంతవరకు పేదలకు సేవ చేస్తూనే ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ,కోడి గిరిబాబు,కోడి సోములు,రావిరాల గణేష్,రావిరాల రమేష్,చెరుపల్లి వీరయ్య,చెరుపల్లి వెంకట్,కోడి ప్రీతి,కోడి చందన,గోపి,బోడ విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల నిర్మాణాలకు ...ఎన్నారై కుంభం రూ. 25 లక్షల విరాళం

మర్రిగూడ,30మే.ప్రభాతవార్త: విదేశంలో స్థిరపడినప్పటికీ తమ ఊరిని మర్చిపోకుండా ఆధ్యాత్మికతను పెంపొందించే ఉద్దేశంతో పలు దేవాలయాల నిర్మాణాలకు 25లక్షల విరాళాలను అందజేశారు కుంభం ప్రీతి -శ్రీనివాస్‌రెడ్డి దంపతులు.మండలపరిధిలోని ఇందుర్తి గ్రామానికి చెందిన కుంభం ప్రీతి -శ్రీనివాస్‌రెడ్డి దంపతులు అమెరికాలో స్థిరపడి ఉన్నారు.కాగా కన్న ఊరిని,తిరిగిన ప్రాంతాన్ని మర్చిపోకుండా స్థానిక నాయకులు చెరుకు లింగంగౌడ్ ద్వారా మండల పరిధి లోని పలు గ్రామాలలోని దేవాలయాల నిర్మాణాలకు విరాళాలు అందజేశారు.మండలంలోని అంతంపేట గ్రామంలో నిర్మిస్తున్నటువంటి



శివాలయ నిర్మాణానికి రూ.15లక్షల విరాళాన్ని, శివన్నగూడ గ్రామంలో రామాలయం నిర్మాణానికి రూ.5లక్షల విరాళాన్ని అందజేశారు. అంతేకాకుండా కన్న ఊరైన ఇందుర్తి మేటిచందాపురం గ్రామంలోని బొడ్రాయి కార్యక్రమానికి రూ.5లక్షలు విరాళం అందజేశారు.దేవుని చల్లని ఆశిస్సులతోనే తమ కుటుంబం నేడు ఈ స్థాయిలో ఉన్నామని,దేవుడు మాకు కొండంత చేస్తే,మేము చేసింది గోరంతే అని వారన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.దైవ కృపతో మరిన్ని ఆధ్యాత్మిక సేవా కార్యాక్రమాలు నిర్వహించేలా ఆ భగవంతుడు తమకు శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు.దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించి తమ దాతృత్వం చాటుకున్న కుంభం ప్రీతి-శ్రీనివాస్‌రెడ్డి దంపతులను పలువురు అభినందించారు.అభివృద్ధిపేరుతో లక్షలు,కోట్లు దోచుకుంటున్న ఈ రోజుల్లో ఎక్కడో విదేశాల్లోఉన్న వారు దేవాలయాల అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించడం గొప్ప విషయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి బోనాల కరపత్రాల ఆవిష్కరణ

మర్రిగూడ,30మే.ప్రభాతవార్త: మండలంలోని ఎరుగండ్లపల్లి గౌడసంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠమహేశ్వర బోనాలు జూన్9వ తేదీన జరుగనున్నట్లు గౌడసంఘం సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా బోనాల కార్యక్రమం కరపత్రాలను ఆ సంఘం సభ్యులు ఆవిష్కరించారు.జూన్ 9వ తేదీన నిర్వహించే బోనాల కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కంఠమహేశ్వర స్వామివారి ఆలయం పున:నిర్మాణం చేపట్టి ముస్తాబు



చేశారు.జూన్ 7,8,9 తేదీలలో ప్రత్యేక పూజలు, హోమాలు, యజ్ఞాలు, బోనాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడతాయని వారు



తెలిపారు.గౌడసంఘం సభ్యులు ముందస్తుగా సహకరించి,కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలోనే ఇల్లు నిర్మించుకోవాలి

### లబ్దిదారులు అత్యుత్సాహం చేస్తే ఇల్లు రద్దవుతోంది

### డిఇ, తహాశీల్దార్, ఎంపిడిఓ విజ్ఞప్తి

తల్లాడ, మే 30, ప్రభాతవార్త: ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలోనే లబ్దిదారులు ఇల్లు నిర్మించుకోవాలని డిఇ బాలాజి, తహాశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు విజ్ఞప్తి చేశారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకం క్రింద మంజూరైన లబ్దిదారులు తల్లాడ పంచాయితీ కార్యాలయం వద్ద ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని లబ్దిదారులకు చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ పేరుతో గృహాలు మంజూరు



చేసిందని, మంజూరైన లబ్దిదారులందరూ గృహనిర్మాణ శాఖ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలకనుగుణంగా లబ్దిదారులు ఇళ్ళు నిర్మించుకోవాలని, ఏ మాత్రం కొలతల్లో తేడాలొస్తే ఇల్లు రద్దవుతుందని గృహ నిర్మాణం పట్ల ప్రభుత్వం చాలా కఠినంగా ఉందని గుర్తు చేశారు. గృహాలు నిర్మించే గుత్తేదారులు కూడా అత్యాశకు పోవద్దని, ప్రభుత్వం లబ్దిదారులకు ఉచితంగా అందించడం కోసం సిద్దంగా ఉందని గృహాలు మంజూరైన లబ్దిదారులకే ఉచితంగా అందించడం జరుగుతుందని, కొందరు అత్యాశకు పోయి ఇసుకతో అక్రమాలకు పాల్పడితే ఇల్లు రద్దవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఓ ఆత్మ, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, తల్లాడ కార్యదర్శి ఎన్‌విఎంయూ కృష్ణారావు, నాయకులు దుండేటి వీరారెడ్డి, గణేశుల రవి, బండారుపల్లి రామారావు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయ మూడవ వార్షికోత్సవం



గట్టుప్పల్,30మే.ప్రభాతవార్త: గట్టుప్పల్ మండల కేంద్రంలో గౌడసంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయ మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా శుక్రవారం గణపతి పూజ,హోమం మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షులు బండారు చంద్రయ్య,ఆలయకమిటీ సభ్యులు,గౌడ సంఘం సభ్యులు,వేద పండితులు పాపయ్యశర్మ, పవన్‌శర్మ,తదితరులు పాల్గొన్నారు.భక్తుల సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# వంశి కుటుంబానికి లారీ డ్రైవర్స్ ఆర్థిక సహాయం



గట్టుప్పల్,30మే.ప్రభాతవార్త: తెరటుపల్లి గ్రామస్తుడు అక్కెనపల్లి వంశి దశదినకర్మ కార్యక్రమంలో వెల్మకన్నె గ్రామానికి చెందిన శ్రీరామాంజనేయ లారీ డ్రైవర్స్ అసోసియేన్ సభ్యులు వంశి కుటుంబాన్ని పరామర్శించి,వారికి మనోధైర్యం కల్పించారు.సంఘం తరుపున కుటుంబానికి రూ.20వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్ మిత్రుల సంఘం అధ్యక్షుడు రావుల యల్లప్ప,మాజీ అధ్యక్షుడు వరికుప్పల భీమయ్య,కొండ కృష్ణయ్య,దోటి శ్రీను,బోయపల్లి వెంకటేశం,కందాల కృష్ణ,జనగాం శంకర్,అయితగోని గణేష్,భీమనపల్లి పవన్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తిలో బొడ్రాయి ప్రతిష్టాన

మర్రిగూడ,30మే.ప్రభాతవార్త:



మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామం బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా జరి గింది. ఈ వేడుకకు తెలం గాణ రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ తొలి చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయనను స్థానిక మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరిత నగేష్‌తోపాటు పలువురు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యూసుఫ్ అలీ,ఏరుకొండ అబ్బయ్య, గ్రామకమిటీ అధ్యక్షులు అశోక్‌గౌడ్,ఐతగోని యాదగిరిగౌడ్, లపంగి భిక్షం, వార్డు సభ్యుడు ఐతగోని గణేష్,దొడ్డి శ్రీనివాస్,హుస్సేన్,చేపూరి సైదులు,కుంభం రవీందర్‌రెడ్డి, సిపిఐ నాయకులు ఏర్పుల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ బాలాజీ కు సన్మానం

తల్లాడ, మే 30, ప్రభాతవార్త: తల్లాడ పోలీస్‌స్టేషన్ నుండి ఖమ్మం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కి బదిలీపై వెళుతున్న బాలాజీ కానిస్టేబుల్‌ను మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎక్కిరాల సుదర్శన్, వి. రమేష్, ఎక్కిరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అనుచి త వ్యాఖ్యలు తగవు

*మిర్యాలగూడ. మే 30 ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై తెలంగాణ మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి తమ స్థాయిని మరిచి రాజకీయ లబ్ది, తమ నాయకుని మెప్పు కొరకు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగద ని టిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రధానమైన హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు కృషి అభినందనీయమని, ఆయనపై విమర్శలు చేస్తే టిడిపి కార్యకర్తలు సహించర న్నారు. ఏపీలో తలసరి ఆదాయం రెండున్నర లక్షలైతే ధనిక రాష్ట్రం తెలంగాణ అప్పుల పాలైందన్నారు. చంద్రబాబు నాయుడుకి రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు, ఆయా ప్రాంతాల అభివృద్ధి సమానమని ఇందులో ఎలాంటి వివక్షత లేదన్నారు. బారాస నాయకులు స్థాయిని మర్చి వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకో క తప్పదన్నారు.



## మిర్యాలగూడ

## గిరిజన రిజర్వేషన్ అమలు కొరకు పోరాడుతాం

*మిర్యాలగూడ. మే 30 ప్రభాతవార్త:*

గిరిజన సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారంతోపాటు పెంచిన 10 శాతం రిజర్వేషన్ అమలు కొరకు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలు చేపడతామని జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ధనవత్ నరేష్ నాయక్ అన్నారు. సంఘం యువజన విభాగం నూతన జిల్లా అధ్యక్షులుగా శుక్రవారం ఆయన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇది రావత్ రవి నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారం కొరకు తమ సొంత గ్రామం దామచర్ల మండలం కొత్తపేట తండా నుండే తమ పోరాటానికి నాంది పలుకుతానన్నారు. గిరిజన పంచాయతీలను ప్రత్యేక రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని వాటి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. తన నియమకానికి సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీ రావత్ రవి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనవత్ శ్రీను నాయక్,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దీ రావత్ శ్రీను నాయక్, నాగు నాయకులతో పాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.

## పశువులకు ఉచిత టీకాలు

### పశువైద్యాధికారి వినయ్ కుమార్

*మాడుగులపల్లి, మే 30ప్రభాతవార్త*



పశు సంవర్ధక శాఖ , తెలంగాణ ప్రభుత్వం, మండల పశువైద్యశాల, మా డ్గులపల్లి ఆధ్వర్యంలో శనివారం నాడు ,మండల కేంద్రం లోని, పశువ ుల దావఖానాలో, ఉచితంగా తెల్ల పశ ువులకు (ఆవులకు,యెడ్లకు) వాటి యొక్క దూడలకు, నాలుగు నేలల వయస్సు నిండిన పశువులకు, బోగ్గ రోగం రోగం(ఎల్ ఎస్ డీ ) వ్యాధి నివారణ టీకాలు అందచేయ నున్నట్లు, కావున రైతులు ఈ అవకాశన్ని సద్వినియోగించుకోవాలని మండల పశు విద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

## శారీరకదారుడ్యంతో సంపూర్ణ ఆరోగ్యం

*మిర్యాలగూడ.ప్రభాతవార్త:*

సెల్ ఫోన్లు,ఇంటర్నెట్ తదితర సామాజిక మాధ్యమాలకు అలవాటు పడిన ఆరోగ్యం పై దృష్టి పెట్టకపోవడంతో పలు రోగాల బారిన పడుతున్నారని, వాటిని అధిగమించేందుకు దాతలు సహకారతో ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని శారీరక దారుడ్యా న్ని పెంపొందించుకోని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. బి ఎల్ ఆర్ బ్రదర్స్, ఎన్.వి.ఆర్ యూత్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో నిర్వహించబడుతున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా శుక్రవారం ఆయన పాల్గొని క్రీడాకారులకు శిక్షణ శిబిరాల దృవ పత్రంతోపాటు, డ్రెస్ కిట్ అల్పాహారం అందించారు. నేటితరం యువత వివిధ రకాల పని ఒత్తిడి ల వల్ల ఆరోగ్యంపై సరిగా దృష్టి పెట్టకపోవడంతో పలు రకాల వ్యాధులకు గురి అవుతున్నారని, దానిని అధిగమించేందుకు దాతలు సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి శిబిరాలను వినియోగించుకొని శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ప్రశాంతత పొందవచ్చు న్నారు. తాను సైతం క్రమం తప్ప కుండా ఇదే మైదానంలో వాకింగ్ చేశానని గుర్తు చేసుకున్నారు. ఫౌండేషన్ తమ సేవలను విస్తరించి సేవలు అందించాలని అందుకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ మైదానంలో వివిధ రకాల క్రీడల్లో శిక్షణ పొందిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గుర్తింపు తెచ్చుకో లన్నారు. నిర్వాహకులను అభినందించిన ఎన్ వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు అశోక్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, తాజా మాజీ కౌన్సిల్ దేశిడి శేఖర్ రెడ్డి, రుణాల్ రెడ్డి, వెంకన్న, కొమ్ము శీను, గోదాల జానకి రామ్ రెడ్డి, నాగు నాయక్, బూడిద సైదులు, ఎంఈఓ బాలాజీ నాయక్, వాకర్స్ అధ్యక్షుడు లక్ష్మణ్, శరత్, శిక్షకులు నాగరాజు, అశోక్ చారి, మనోహర్, లక్ష్మణ్ తదితరులున్నారు.

## భవితకు మోక్షం కలిగేనా

*మాడుగులపల్లి, మే 30ప్రభాతవార్త*



మండలం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయినప్పటికి మండల కేంద్రం లో, ఇంకా నిర్మాణం కాని అనేక ప్రభుత్వ కార్యాలయ భవనాలు, అందులో ముక్యంగా18 సంవత్సరాల లోపు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటు చేయనున్న భవిత సెంటర్ కు, భవనం లేక పోవడం, అది భునాది దశలోనే దర్శనమిస్తుండడం తో, పనులు పూర్తయ్యిదెప్పుడు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల భవితకు అందుబాటు లోకి వచ్చేదెప్పుడని.., భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## శారీరకదారుడ్యంతో సంపూర్ణ ఆరోగ్యం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్.

*మిర్యాలగూడ. మే 30 ప్రభాతవార్త:*

సెల్ ఫోన్లు,ఇంటర్నెట్ తదితర సామాజిక మాధ్యమాలకు అలవాటు పడిన ఆరోగ్యం పై దృష్టి పెట్టకపోవడంతో పలు రోగాల బారిన పడుతున్నారని, వాటిని అధిగమించేందుకు దాతలు సహకారతో ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని శారీరక దారుడ్యా న్ని పెంపొందించుకోని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. బి ఎల్ ఆర్ బ్రదర్స్, ఎన్.వి.ఆర్ యూత్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో నిర్వహించబడుతున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా శుక్రవారం ఆయన పాల్గొని క్రీడాకారులకు శిక్షణ శిబిరాల దృవ పత్రంతోపాటు, డ్రెస్ కిట్ అల్పాహారం అందించారు. నేటితరం యువత వివిధ రకాల పని ఒత్తిడి ల వల్ల ఆరోగ్యంపై సరిగా దృష్టి పెట్టకపోవడంతో పలు రకాల వ్యాధులకు గురి అవుతున్నారని, దానిని అధిగమించేందుకు దాతలు సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి శిబిరాలను వినియోగించుకొని శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ప్రశాంతత పొందవచ్చు న్నారు. తాను సైతం క్రమం తప్ప కుండా ఇదే మైదానంలో వాకింగ్ చేశానని గుర్తు చేసుకున్నారు. చిన్నారి క్రీడాకారులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలన్నారు. ఫౌండేషన్ తమ సేవలను విస్తరించి సేవలు అందించాలని అందుకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ మైదానంలో వివిధ రకాల క్రీడల్లో శిక్షణ పొందిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గుర్తింపు తెచ్చుకో లన్నారు. నిర్వాహకులను అభినందించిన అనంతరం చిన్నారులతో వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు అశోక్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, తాజా మాజీ కౌన్సిల్ దేశిడి శేఖర్ రెడ్డి, రుణాల్ రెడ్డి, వెంకన్న, కొమ్ము శీను, గోదాల జానకి రామ్ రెడ్డి, నాగు నాయక్, బూడిద సైదులు, ఎంఈఓ బాలాజీ నాయక్, వాకర్స్ అధ్యక్షుడు లక్ష్మణ్, శరత్, శిక్షకులు నాగరాజు, అశోక్ చారి, మనోహర్, లక్ష్మణ్ తదితరులున్నారు.



## ముఖ్య మంత్రి సహాయానిధి పేదల పాలిట వరం

*మాడుగులపల్లి, మే 30ప్రభాతవార్త*



మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన మంగ సైదులు, ఎరెడ్ల జ్యోతి గత కొంత కాలంగ అనారోగ్యం తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకోగ ఇరువురికి, మండల పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి సహకారం తో, సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరి కాగా శుక్రవారం నాడు లబ్ధిదారులకు,మంగ సైదులు కు రూ.46 వేల రూపాయలు ఎరెడ్ల జ్యోతి కి 26, రూపాయల చెక్కు గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్ చేతుల మీదగా అందజేయడం చేయడం జరిగింది.వారి వెంట మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, కట్ట శ్రీనివాస్ రెడ్డి, బొప్పని లక్ష్మయ్య, మంగ నాగరాజు, రాచూరి యాదయ్య లు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాలలో వసతులను మెరుగుపరచుకోవాలి

*త్రిపురారం.ప్రభాతవార్త:*



మండలంలోని గ్రామాల నుంచి వచ్చే 18 ఏళ్లలోపు ప్రత్యేక అవసరాల బాల బాలికల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలలో కనీస వసతులను మెరుగుపరుచుకోవాలని తహశీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న సివిల్ వర్క్స్ ను పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు చక్కటి వసతి కల్పించాలని, అందులో భాగంగానే ఆయా కేంద్రంలో జరిగే మరమత్తులు, ర్యాం కం రైలింగ్, కలరింగ్ తో పాటు విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రినంత ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లల కొరకు నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిసోర్స్ పర్సన్స్ జానీ పాషా, శ్రీనివాస్ తదితరులున్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యేజయవీర్ రాక

*త్రిపురారం. ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుం దూరు జయవీర్ రెడ్డి శనివారం మండల కేంద్రానికి రానున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఈనెల 31న మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక రైతు వేదికలో జరిగే కళ్యాణ లక్ష్మి శ్రీ షాదీము వరకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేయను న్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట మండల పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## కనకదుర్గ దేవాలయంలో లక్ష కుంకుమ పూజలు




హుజూర్‌నగర్ రూరల్,మే30,ప్రభాతవార్త:

హుజూర్‌నగర్‌మండలం బూరుగడ్డలోని కనకదుర్గదేవాలయంలో మహిళలు లక్షకుంకుమ పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.హైదరాబాద్ కు చెందిన ఎలిశెట్టి సాధన్-తేజస్విని లు అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు.ఆలయ అర్చకులు రెంటాల రవిశర్మ అమ్మవారిని పూలమాలలతో,గాజులతో అలంకరించారు. మహిళా భక్తులు లలితా సహస్రనాయం జపించారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమములో సోమగాని వీరస్వామి పుష్పలత, మొక్క వీరబాబు ప్రమీల, కుక్కడపు గోపయ్య వీరమ్మ , ఆతుకూరి రామయ్య సుజాత , ధర్మకర్త బత్తిని వెంకన్న, గువ్వల గోపి ,గువ్వల నాగేంద్రరావు, సోమగాని వీరస్వామి, చనగాని మట్టపల్లి, ఎలుగూరి నాగేశ్వరరావు, స్థానిక మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పంపిణీ కి జీలుగ విత్తనాలు సిద్ధం

నేరేడుచర్ల, మే 30, ప్రభాతవార్త:

నేరేడుచర్ల మండల వ్యవసాయ కార్యాలయంలో 30 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి జావిద్ శుక్రవారం తెలిపారు.మండలంలోని చిల్లేపల్లి,దిర్శించర్ల, కల్లూరు, నేరేడుచర్ల క్లస్టర్ల పరిధిలో మొత్తం 24,600 ఏకరాల్లో వరిపంట సాగు అవుతున్నట్లు తెలిపారు.దీనికి గాను 400 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు అవసరం అని ప్రతి పాధనలు పంపించగా 70 క్వింటాళ్లు మాత్రమే పంపిణీ చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారులు హామీ ఇచ్చారని దానిలో భాగంగా ప్రస్తుతం 30 క్వింటాళ్ల జీలుగులు పంపించినట్లు తెలిపారు. జీలుగు విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ తో స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## మండల వనరుల కేంద్రానికి చేరిన పాఠ్యపుస్తకాలు

నేరేడుచర్ల ,మే 30, ప్రభాతవార్త:

జూన్ 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న సందర్భంగా ం ప్రభుత్వం ముందస్తుగానే పుస్తకాలను మండల వనరుల కేంద్రానికి సరఫరా చేసినట్లు ఎంఇఒ పుట్లూరి సత్యనారాయణరెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 32 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, 25 ప్రాథమిక పాఠశాలు, 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా వాటిలో సుమారు 1700 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. వీరికి 14,181 పాఠ్యపుస్తకాలు కావాలని ప్రతిప్రాధనలు పంపించగా ప్రస్తుతం 7561 పాఠ్య పుస్తకాలు ప్రభుత్వ సరఫరా చేసినట్లు తెలిపారు.మిగిలిన 6620 పుస్తకాలు త్వరలో రానున్నాయని ఎంఈఓ తెలిపారు.

## విశేష అలంకరణలో దర్శనమిచ్చిన విజయదుర్గ

నేరేడుచర్ల, మే30, ప్రభాతవార్త:



శ్రీ విజయదుర్గ ఆలయంలో శుక్రవారం అమ్మవారు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు అమ్మవారిని పూలమాలలతో గాజులతో ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక, పరిసర ప్రాంత భక్తులు అత్యధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షించారు.

## డీజే నిర్వాహకుడు పై కేసు నమోదు

గరిడేపల్లి,మే30,ప్రభాతవార్త:

కాల్వపల్లిలో అనుమతులు లేకుండా వివాహ మహోత్సవానికి డీజే ఏర్పాటు చేసి ఊరేగింపు చేస్తున్న నిర్వాహకుడుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చలి కంటి నరేష్ తెలిపారు. శుక్రవారంమాట్లాడుతూ మండలంలోని కాల్వపల్లి గ్రామంలో గురువారం రాత్రి చినగాని నరసింహారావు అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా అదే గ్రామానికి చెందిన కలవకుంట్ల గణేష్ వివాహ ఊరేగింపుకు డీజే పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగిస్తుండగా వాహనంతో సహా డీజే నిర్వహకుడు నరసింహారావు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు, మండలంలో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని ప్రజలు ఎవరు అనుమతులు లేకుండా ర్యాలీలలో సమావేశాలలో ఇతర ఉత్సవ కార్యక్రమాలలో డీజే ఉపయోగించవద్దని ఆయన తెలిపారు.

## ఉపాధి హామీ లో 100 రోజుల పని కల్పించడం లో విఫలం



హుజూర్‌నగర్ రూరల్,మే30,ప్రభాతవార్త:

గ్రామాల్లోని వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించెందుకు నాటి ఇందిరా ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను కేంద్రప్రభుత్వం నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తుందని బ్లాక్ ఐఎన్‌టియుసి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్‌రెడ్డి, ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య ఆరోపించారు.శుక్రవారం మండలంలోని గోపాలపురంలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దశల వారీగా గ్రామీణ ఉపాధి హామీ పథకంకు నిదుల కోరత సృష్టిస్తుందని పథకాన్ని తొలగించాలని చూస్తున్నారని అన్నారు.అందులో బాగంగానే కూలీలకు 100 రోజుల పని కలిపించడం లేదని వారు ఆరోపించారు. అలాగే కూలీలకు వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తున్నారని, ఉపాధిహామీ కూలీలు పని చేస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగితే కేంద్రప్రభుత్వమే ప్రమాదబీమా వర్తించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మండలఅధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి, ఐఎన్‌టియుసి నాయకులు మద్దం నాగేందర్ ,రాయపూడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన యువకులపై కేసు నమోదు

గరిడేపల్లి, మే 30, ప్రభాతవార్త:

వీధిలో బైక్ పై వెళుతున్న వ్యక్తి దారి అడిగినందుకు కొంతమంది యువకులు సదరు వ్యక్తిపై దాడి చేసి గాయపరిచినందుకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తెలిపారు. శుక్రవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని కాల్వపల్లి గ్రామంలో ధూపాటి మోహన్ అనే వ్యక్తి గురువారం సాయంత్రం హుజూర్నగర్ పట్టణంలోని డిగ్రీ పరీక్షలు రాసి తిరిగి తన బైక్ పై కాల్వపల్లి గ్రామంలోని తన ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో మార్గమధ్యలో మామిడి రమేష్ ఇంటి ముందు డీజె పెట్టుకుని పాటలకు డాన్స్ చేస్తూ కొంత మంది యువకులు దారి ఇవ్వము అంటూ మోహన్ పై రాయితో దాడి చేసి గాయపరిచినందుకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. దాడికి పాల్పడిన ఏడుగురు యువకులపై మోహన్ తల్లి నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## వేణుగోపాల స్వామి దేవాలయంలో గోపూజ



హుజూర్‌నగర్ రూరల్ ,మే 30, ప్రభాతవార్త:

హుజూర్‌నగర్ మండలం లోని బూరుగడ్డ లో కొలువైన శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణు గోపాలస్వామి దివ్యక్షేత్రము లో శుక్రవారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజ,అర్చనలు, అభిషేకాలు అనంతరం గోపూజ ను అర్చకులు శాస్త్రోక్తంగా అర్చకులు నిర్వహించారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గోపూజ ప్రవాస భారతీయులు ములుగు భాస్కర్ వీణా దంపతులు ,గింజల నరేందర్‌రెడ్డి వాసంతి,కొండూరి ఇందిరా హరీష్‌మాధురి , మంచాల శ్రీధర్ కవిత లు నిర్వహించినట్లు ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య తెలిపారు .కార్యక్రమంలో ధర్మకర్తలు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఈవోఎంపీ లక్ష్మణరావు,సురబి,సైదులు,మేకపోతుల వెంకటేశ్వరు, చెన్నగాని మట్టపల్లి, సత్యనారాయణ, ప్రదీప్ వర్మ, అనసూర్యమ్మ, శాంతమ్మ, కళ్యాణి, సైదమ్మ, రమాదేవి, పుష్ప, లక్ష్మమ్మ, మంగమ్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గెల్లి

హుజూర్‌నగర్‌టౌన్ మే 30 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన యువజన ఆర్యవైశ్య నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చ న భర్త గెల్లి రవిని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ శుక్రవారం నియామకపత్రాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆయన ఆదేశాల మేరకు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన గెల్లి రవి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, గౌరవ మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

## గ్రామ పాలన అధికారుల పరీక్షలో ప్రతిభ

### - రాష్ట్ర 603, జిల్లా 16వ ర్యాంక్ పొందిన బండ్ల అన్నపూర్ణ

హుజూర్‌నగర్‌టౌన్ మే 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలోని గోవిందపురంకు చెందిన బండ్ల అన్నపూర్ణ ఇటీవల నిర్వహించిన గ్రామపరిపాలన అధికారుల ఎంపిక పరీక్షలో రాష్ట్ర 603 ర్యా ంక్, జిల్లా 16వ ర్యాంక్‌ను సాధించారు. ప్రభుత్వం గతంలో వీఆర్వో, వీఆర్ఏలుగా పనిచేసిన వారికి గ్రామ పాలనాధికారులుగా అవకాశం కల్పించడం కోసం ఈ ఎంపిక పరీక్ష నిర్వహించగా అన్నపూర్ణ ఎంపిక పరీక్షలో ప్రతిభతో ర్యాంక్ పొందటంతోపాటు జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా నియామక పత్రం అందుకోనున్నారు. ఆమె ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక కౌన్సిలర్లు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## 3వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి



హుజూర్‌నగర్‌టౌన్ మే 30 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 3వ వార్డును స్థానిక కౌన్సిలర్‌గా, మున్సిపల్ వైస్ చైర మ్మన్‌గా పనిచేసి వార్డులో కోట్లాది రూపాయలతోఅనేక అభివృద్ధి కార్యక్రమాలు చే పట్టినట్లు మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 3వ వార్డులో మున్సిపల్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఆయన నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటు వంటి కోట్లాది రూపాయల అభివృద్ధితో పట్టణాన్ని తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి బాబు,పగిడి నాగేంద్రబాబు,నంద్యాల వెంకటరెడ్డి,దగ్గుపాటి బాబూరావు,బండి వెంకటరెడ్డి, చంద్రశేఖర్,పిల్లి శివ,రామ్మూర్తి, కార్తీక్,నగేష్,పిల్లే,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో చింతపండు దొంగతనం పై భక్తులు ఆగ్రహం..

## -యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో విలువైన సంపదకు రక్షణ ఉందా.

## -.పూర్తి స్థాయిలో సీసీ కెమెరాలు పనిచేస్తున్నయా ?

## -ఫైమెన్ కమిటీ విచారణలో అసలు నిందితులెవరో తేలనుందా..

*యాదగిరిగుట్ట ,మే 30 ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ శ్రీనరసింహస్వామి వారి ఆలయంలో లడ్డు తయారీ కేంద్రంలో ఈనెల 28 న జరిగిన చింతపండు దొంగతనం పై స్థానికులు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ దొంగతనం వెనకాల ఆలయ అధికారుల ప్రమేయం ఉండి ఉంటుందని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ ఘటనకు మరో కారణం ఆలయ ఈవో పూర్తి స్థాయిలో యాదగిరిగుట్టలో విధులు నిర్వహించకపోవడం, కేవలం ఇంచార్జి ఈవోగా ఉంటూ యాదాద్రి ఆలయానికి కొంత సమయం కేటాయించడం వలన కూడా అధికారులకు ఇలాంటి తప్పిదాలు చేయడానికి అవకాశం ఉందని స్థానికులు భక్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..స్వామివారి ఆలయంలో కేవలం చింతపండుకే రక్షణ లేకుండా దొంగతనానికి పాల్పడిన ఘటన చోటు చేసుకోవడంతో స్వామివారి ఆలయ గోపురాన్ని బంగారు తపడంతో పాటు స్వామి వారి ఆలయంలో విలువైన సంపదకు రక్షణ ఉందా లేదా అనే అనుమానాలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటనలకు వెనకాల ఆలయ



అధికారుల ప్రమేయం ఎంతవరకు ఉండి ఉంటుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆలయంలోని కొన్ని విభాగాలలో ఏళ్ల తరబడిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఉద్యోగ బదిలీలు లేకపోవడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపి అసలు దోషులను గుర్తించి వారిపై శాఖపైరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బదిలీలు కూడా చేయాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.యాదాద్రిలో చింతపండు దొంగతనంపై ఆలయ ఎస్పీఎఫ్ ఆర్ ఐ శేషగిరిరావు విలేకరులతో మాట్లాడుతూ రాత్రి రెండు గంటల ఇరవై నిమిషాల సమయంలో ఎస్పీఎఫ్ సెంట్రీ ప్రసాద తయారీ కేంద్రం వైపు వస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనిపించడంతో పట్టుకునే ప్రయత్నం చేయగా ఆ ఇద్దరు వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేశారని, అది గమనించిన ఎస్పీఎఫ్ సెంట్రీ వెంటనే తన వైర్లెస్ సెట్లో పెట్రోలింగ్ ఎస్పీఎఫ్ సిబ్బందికి అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని చెప్పడంతో అలర్ట్ అయినా ఎస్పీఎఫ్ సిబ్బంది నిందితులని అదుపులోకి తీసుకొని విచారించగా వారిద్దరూ ప్రసాద తయారీ కేంద్రంలో ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేసేవారని తెలిపారు. వారిని ఎస్పీఎఫ్ సిబ్బంది పరిశీలించగా అప్పటికే కారులో ఆరు బస్తాల చింతపండును వేయడంతోపాటు ఇంకొక నాలుగు బస్తాల చింతపండు కన్వేయర్ బెల్ట్ లో వస్తుండడం గుర్తించారు. ఇది గమనించిన ఎస్పీఎఫ్ సిబ్బంది వారు ఇద్దరూ దొంగతనానికి పాల్పడుతున్నారని నిర్ధారించుకున్న తర్వాత ఆలయ ఉన్నతాధికారులకు ఎస్పీఎఫ్ సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారాన్ని చేరవేస్తూ నిందితులను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీసులకు అప్పగించడంతో వారిపై కేసు నమోదు చేస్తూ విచారణ కొనసాగిస్తున్నారని తెలిపారు..

## యాదగిరి గుట్ట



## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

*ఆలేరు మే 30 ప్రభాతవార్త*



నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవనిఆలేరు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం శ్రీ లక్ష్మి శ్రీ నర్సింహా స్వామి దుకాణం, గ్రోమోర్ ను విత్తనాలు, ఎరువుల దుకా ణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువుల, విత్తనా లను స్టాక్ రిజిస్ట్రర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీలర్లు తమ స్టాక్ వివరాలను అప్డేట్ చేయాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడియాక్ట్ అమలు చేస్తామన్నారు. ప్రతి దుకాణంలో స్టాక్ బోర్డు, ధరల పట్టికలు తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడిగాల రాజేశ్వర్, గ్రోమోర్, ఎరువుల, దుకాణాల నిర్యాహకులు తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు నరేష్ ఆర్థిక సాయం



*రాజాపేట, మే 30 ప్రభాతవార్త*

రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వేల్పుల మల్లయ్య దహన సంస్కారాల కు 5,000/ రూపాయలు శుక్రవారం .. కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్.. అందజేసి పరామర్శించారు... ఇంజ (బక్క) నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ తరపున ఈ సాయాన్ని అందజేశారు. బీర్ల ఫౌండేషన్ నుంచి వచ్చే బియ్యాన్ని కూడా వారి కుటుంబానికి త్వరలో అందిస్తామని హామీ ఇచ్చారు.కుటుంబానికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ ,ఇంజ శ్రీరాములు, ఇంజ స్టీవెన్, చేర్యాల నాగయ్య, ఇంజ బాబు, చేర్యాల నరేష్, చేర్యాల వినోద్, ఇంజ నర్సయ్య, ఇంజ దాస్, చేర్యాల లక్ష్మయ్య, వేల్పుల స్వామి, వేల్పుల వెంకటేష్ ,వెల్పుల కర్ణాకర్, వేల్పుల జేయంత్,ఇంజ బాబూరావు, వేల్పుల సంజయ్ ,ఇంజ బబ్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, సుధాకర్, రఘు, ఇతర కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు..

## రాత్రి వరకు కూడా కొనసాగిన రైతు రిజిస్ట్రేషన్.

*రాజపేట, మే 30 ప్రభాతవా ర్త*



రైతు రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి వరకు కూడా ఏవో పద్మజ బృందం కొనసాగించారు. రాజపేట మండలంలో మూడు గ్రామాలలోని రైతు వేదిక కేంద్రాలైన రాజాపేట, పాముకుంట, బొందుగుల గ్రామాలలో కార్యక్రమం సాగింది. దాదాపు రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కేంద్రాల వద్దకు ఆయా గ్రామాల పరిధిలోని రైతులు ఉదయం నుంచి బారులు తీరారు. ఏవో పద్మజ పర్యవేక్షణలో స్వయంగా వుండి కార్యక్రమం పూర్తి అయ్యేలా తగు చర్యలు ఎప్పటికప్పుడు తీసుకున్నారు. శుక్రవారం రాత్రి వరకు రాజపేటలోని రైతు కేంద్రంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో ఏఈఓ లతోపాటు, ప్రత్యేక బృందంతో నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. దీంతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ పుంజుకోవడంతో రైతులతో వస్తున్న విమర్శలు తగ్గాయి. మండలంలో దాదాపు 17వేల మంది రైతులు ఉండగా, వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న వారు కూడా ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు సమాచారం వచ్చే ఫోన్ ను కూడా వెంట తీసుకొని రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించుకున్నారు. రైతు రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను, రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే జరిగే ఇబ్బందులను ఏవో పద్మజ రైతులకు వివరించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ ఓ సి అందజేత



*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 30*

నిరుపేదలు అనాథలు ఎవ్వరు కూడా అనారోగ్యంతో బాధపడొద్దని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ కి ముందుగా చికిత్స చేసుకోవడం కొరకు ఎల్ఓసిని ఇవ్వడం అందరికీ అదృష్టం అని తొండలవాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బింగి మహేష్ అన్నారు శుక్రవారం తొండలవాయి గ్రామానికి చెందిన చింత సహదేవులు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అతనికి 5 లక్షల రూపాయల ఎల్ఓసిని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో అతనికి అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో చింత శివశంకర్ సునీల్ విజయ్ సతీష్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## గద్దర్ అవార్డుకు ఎంపికైన మల్లేశం సినిమా..

*ఆలేరు మే 30 ప్రభాతవార్త*



చేనేత బతుకులను కండ్లకు అద్దినట్టుగా చింతకింది మల్లేశం తన తల్లి ఆసుపోయడానికి పడుతున్న బాధను చూసి చెల్లించిపోయి ఏడు సంవత్సరాలు కఠోరమైన కష్టంతో ఆసు యంత్రాన్ని సృష్టించి గతంలో అబ్దుల్ కలాం అవార్డు , పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. ఎన్నో ఇన్నోవేషన్స్ లో పాల్గొని చేనేత రంగానికి సులభమైన పద్ధతిలో యంత్రాన్ని తయారుచేసి చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి చింతకింది మల్లేశం. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గద్దర్ అవార్డుకు మల్లేశం సినిమాకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. మల్లేశం సినిమాకు దర్శకత్వం, నిర్మాత, కథ స్క్రీన్ ప్లే వహించిన రాజు రాచకొండకు, నటీ,నటిమనులు ప్రియదర్శి, అనన్యకు, సినిమా నిర్మాణంలో పనిచేసిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాలలో రైతు రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేయాలి



*రాజాపేట మే 30 ప్రభాతవార్త*

రాజపేట మండలం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజపేట వ్యవసాయ అధికారి పద్మజకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఆయా గ్రామాలలోని రైతు రిజిస్ట్రేషన్ చేయాలని సిపిఐ బృందం వ్యవసాయ అధికారి కి వినతి పత్రం ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ళ లింగం, ఏఐటియుసి మండల కార్యదర్శి మూల పోచయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు కరుణాకర్, తుమ్మ యాదగిరి,బండి చంద్రయ్య,గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



*ఆలేరు మే 30 ప్రభాతవార్త*

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , ఆలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ కొండలరావు అన్నారు. శుక్రవారం అతిథి గృహం వద్ద ఎస్హెచ్ఓ రజనీక ర్ తో కలిసి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఫోన్ యాప్ ల పేరుతో పలు రకాల మోసాలు జరుగుతున్నాయి అని,మీకు లోన్లు వచ్చినయని , బహుమతులు వచ్చాయని, కరెంటు బిల్లు పే చేయాల్సి ఉందని, సైబర్ నేరగాళ్లు వలపన్ని మోసాలకు పాల్పడుతు న్నారని వివరించారు. అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలి పారు. దూరా ప్రాంతాలకు వెళ్లే వారు స్థానికంగా పోలీసులకు సమాచారం అందించాలని, విలువైన వస్తువులు ,బంగారు ఆభరణములు , డబ్బులు బ్యాంకులలో, లాకర్లలో భద్రపరుచుకోవాలని తెలియజేశారు.అసాంఘిక శక్తుల పట్ల పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపుతుందన్నారు. మండల వ్యా ప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా మొబైల్ పెట్రోలింగ్ గస్తి తిరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు , ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతం అందరి బాధ్యత

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను రక్షి ంచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెంబర్ 2 ఉన్నత పాఠశాలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లకు ఐదు రోజులపాటు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమ శిబిరాన్ని సందర్శించి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గుతుందని దీని ప్రభావం వల్ల రాబోయే కాలంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ మనగడకు ప్రమాదం పొంచి ఉందన్నారు. జూన్ 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ గ్రామస్తులు, విద్యా కమిటీ, ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను కట్టుబడి ఉన్నానన్నారు. ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను, ప్రయోజనాలను ఇప్పించేందుకు తాను కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులకు త్వరలో పదోన్నతులు, బదిలీలు జరిపే విధంగా



ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధ్యాయులను ఎప్పటికప్పుడు ఆధునికీకరించుకునేందుకు దోహద పడుతుందన్నారు. అనంతరం గర్ల్స్ హై స్కూల్ నందు జరుగుతున్న స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని కూడా సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి దేవరశెట్టి జనార్దన్, కందిబండ శ్రవణ్ కుమార్, కోర్సు డైరెక్టర్ అనుములపురి సీనయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెల్లా ప్రసాద్, పెనుగొండ శ్రీనివాస్, వనమాల వెంకటేశ్వర్లు, నాగరాణి , దామెర శ్రీనివాస్, మండల విద్యాధికారులు ధారాసింగ్, బాలునాయక్, సత్యనారాయణ రెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి , ఆర్ పి శ్రవణ్ కుమార్, శివయ్య, ఆర్ యు పి పి అధ్యక్షులు గుంటి సత్యనారాయణ, ఆనంద్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు రక్షణ కవచం పి ఆర్ టి యు



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పి ఆర్ టి యు సంఘంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి సంఘం రక్షణ కవచంగా ఉంటుందని శాసనమండలి సభ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇటీవల మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున సంఘం సంక్షేమ నిధి నుండి చెక్కులను అందజేసి ప్రసంగించారు. చివేముల మండలం దురాజ్ పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న లిక్కి రామారావు అదేవిధంగా సూర్యాపేట పట్టణ ఎంఏఎం హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న గోపనబోయిన అశోక్ కుమార్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు జిల్లా సంఘ కార్యాలయంలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. అలాగే వారి కుటుంబానికి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు ఉద్యోగ కల్పన ఇప్పించే బాధ్యత తనదేనని , రాబోయే కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత చికిత్స అందించే హెల్త్ పాలసీని రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ ,ఉపాధ్యాయులకు కాంట్రాక్టు సిబ్బందికి అందరికీ వర్తింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి ఉత్తర్వులు ఇప్పిస్తానని పేర్కొన్నారు గత ప్రభుత్వ హయాంలో సిపిఎస్ ఉద్యోగులకు డెత్ గ్రాట్యూయిటి మరియు ఫ్యామిలీ పెన్షన్ పి ఆర్ టి యు సంఘం ఇప్పిచ్చిందని , రాబోయే కాలంలో ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వాన్నీ ఒప్పిస్తానని తెలియజేశారు . గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం కారుణ్య నియామకం ఉద్యోగి మరణించిన నెలలోపు వారి కుటుంబ సభ్యులకు వచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య నల్గొండ ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డి మాజీ గౌరవాధ్యక్షులు కందుకూరి శివశంకర్ సూర్యాపేట మండల మరియు పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వల్లెం శంకర్ ప్రసాద్ , పటేల్ శ్రీమాన్ రెడ్డి, మారగాని వెంకటేశ్వర్లు, వల్లెం శేఖర్, చివేముల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ బషీర్, పొదిల రవీందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాజా ఖలీల్ అహ్మద్ ఖాన్, ఎల్లు వెంకట్ రెడ్డి, పొన్నగంటి ప్రతాప్ కుమార్, గిరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### పని దినాలు, రోజువారి కూలీ పెంచాలని

### కలెక్టరేట్ ముందు ధర్నా

భువనగిరి రూరల్ మే 30 ప్రభాతవార్త

:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని,రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని ఈ కుట్రలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడి చట్టాన్ని పరిరక్షి ంచుకుందామని పిలుపునిచ్చారు.శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, చట్టపరి రక్షణ కోసం వందలాది మంది కార్మికులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పరిపాలన అధికారి జగన్ కు . వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం బడ్జెట్లో 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉండగా 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.నిధులు,పని దినాలు తగ్గించడం,జాబ్ కార్డులు ఇవ్వకపోవడం, కూలీ రేటు పెంచకపోవడం, చట్టంలో ఉన్న వాటిని అమలు చేయకుండా మౌలిక వసతులను తగ్గించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ఉపాధి హామీలో పనిచేస్తున్న సమయంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, 2025 జనవరి నుండి నిలుపుదల చేసిన నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలని, జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 164 ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను, ఏ.పి.ఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి, గుంటోజు శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కూకుట్ల చొక్కా కుమారి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జెరాములు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, కొండాపురం యాదగిరి, సిలివేరి ఎల్లయ్య, దొడ్డి బిక్షపతి, బోయ యాదయ్య, మెతుకు అంజయ్య, మానె సాలయ్య, బొమ్మకంటి లక్ష్మీ ృనారాయణ, వల్లంబట్ల శ్రీనివాసరావు, చింతకాయల నర్సింహ, గాడి శ్రీనివాస్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.






## పుష్పాలంకరణలో పిల్లలమర్రి లక్ష్మీ నాథుడు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ ృ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అర్చకుడు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా అర్చకుడు మాట్లా డుతూ జిల్లాలో ఉత్తర ముఖం కలిగిన పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ ృ చెన్నకేశవ స్వామి వారికి విశేషంగా భక్తుల సహకారంతో పుష్పాలంకరణ సేవను ప్రతి శుక్రవారం నిర్వహిస్తామని తెలిపారు.దివ్య శోభాయమానంగా దర్శనమిచ్చే లక్ష్మీ ృ నాథుడను దర్శిస్తే కోటి జన్మల పుణ్యఫలం అన్నారు.బావిలో వెలసిన స్వామికి అభిషేకం ప్రీతి అని ప్రతి రోహిణి నక్షత్రం రోజున ఉదయం స్వామి వారి నిజ రూప దర్శనం తదుపరి పంచామృత అభిషేకం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్, ఆలయ ఛైర్మెన్ గుకంటి రాజబాబు రెడ్డి,కమిటీ సభ్యులు, భక్తులు ముడంబై సారిక, పశ్య రాజశేఖర్ రెడ్డి మంజుల దంపతులు,గవ్వ అహల్య, మెరెడ్డి సువర్ణ,గుజ్జ శ్రీదేవి,గవ్వ విజయలక్ష్మీ ృ, అంకం భిక్షం మల్లీశ్వరి భక్తులు పాల్గొన్నారు.



## ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరికిశోర్ విరాళం అందజత



తుంగతుర్తి . మే 30. ప్రభాతవార్త

మండల పరిధిలోనీ గొట్టిపర్తి గ్రామంలో జూన్ 2 నుంచి 5 వరకు జరిగే శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరికిశోర్ కుమార్ పంపిన విరాళాన్ని శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులకు 25 వేల రూపాయలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కిశోర్ కు గ్రామస్తులు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, రాములు గౌడ్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తెడ్డు హరిబాబు, బర్ల సోమన్న, దూదిగాని లింగయ్య, బాలగాని ప్రవీణ్, వెంకన్న, యాకన్న, రాజరికం వెంకటాచారి,సురేష్, పరశురాము, నగేష్ పాల్గొన్నారు.

## జూన్ 1న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

మునుగోడులోని క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక రక్తదాన శిబిరంకాంగ్రెస్ ,యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలియువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డినల్గొండ. ప్రభాతవార్త. మే. 30మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస ్కరించుకొని జూన్ 1న ఆదివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని యువత, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, తమ రక్తదానంతో ప్రాణాలను కాపాడే మహత్తర సేవలో భాగస్వాములవ్వాలని,ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ తమ పాత్రను నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షి ంచారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

సిరిసిల్ల, మే 30 , (ప్రభాతవార్త

జిల్లాలో జూన్ 2న నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ..రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి జెండా ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద వైద్య బృందాలచే



వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందీగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు కలెక్టరేట్ ఏ ఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ ఆధ్వర్యంలో శుక్రవారం కేకు కట్ చేశారు.ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని దేవుడిని వేడుకున్నారు.ఆయన కాంగ్రెస్ పార్టీలో జిల్లాస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదిగిన నేతగా గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుల వెంకట్, అంతగిరి బాలపోచయ్య, కరివేద కరుణాకర్ రెడ్డి, మచ్చ రాజేశం, జెట్టి మల్లేశం, జమాల్,బదుగు లింగం, గొడుగు నర్సయ్య,నవీన్ రెడ్డి, గూడ నరేందర్ రెడ్డి,జుట్టు నగేష్,ఒగ్గు మధు, గంగం అనిల్ కుమార్, యాస నిఖిల్, పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, ఉద్యానవన అధికారులు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రైతులకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. పంటలకు సరైన మోతాదులో యూరియా ఉపయోగించడం, పచ్చిరొట్ట ఎరువులు వాడకం, వర్మి కంపోస్ట్, పశువుల ఎరువు వాడడం, అవసరమైన మోతాదులో రసాయనాల వాడకం, సాగునీటి యాజమాన్యం, కూరగాయల సాగు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, వేప సంబంధిత పురుగుల మందులు వాడటం, పంటమార్పిడి తదితర అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు



వివరించారు. పలు పంటలు సాగుపై రైతుల సందేహాల ను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ టి. అరుణ్ బాబు, డాక్టర్ ఎ. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎం. డి. సలావుద్దీన్, ఉద్యానవన అధికారి సి హెచ్ లోకేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, తిరుపతి రెడ్డి, లీడ్ బ్యాంకు కౌన్సిలర్ వెంకట రమణ, వ్యవసాయ విస్తరణాధికారి బి. ప్రవీణ్, కళాశాల విద్యార్థులు సాయి, సంవర్ధ్, ప్రగ్య, ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి హరీష్ లతోపాటు పలువురు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త

వేసవిలో కబడ్డీ, వాలీబాల్ క్రీడా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు శుక్రవారం టి షర్టులు అందించారు.మండలంలోని గాలిపెల్లి పాఠశాల వేదికగా ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో గాలిపల్లి మరియు పరిసర గ్రామాల బాల బాలికలకు స్థానిక రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఫ్రెష్ చికెన్ సెంటర్ ఇల్లంతకుంట వారు దుస్తులను బహూకరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పావని,ఈతరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు, గోవికారి నరేష్,ఎంద్ర సాయి గణేష్,రెడ్డి అసోసియేషన్ బాధ్యులు రవీందర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వంశీ,వ్యాయామ ఉపాధ్యాయులు సాన బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేట విద్యార్థికి గౌలిదొడ్డి సీఈఓ కళాశాలలో ప్రవేశం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన చిప్పల విశాల్ కు గౌలీదొడ్డి సీఈవో కళాశాలలో ప్రవేశం పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. స్థానిక పాఠశాలలో విశాల్ 2025 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 561 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచినట్లు తెలిపారు. పాఠశాలకు, అటుతల్లిదండ్రులకు గ్రామానికి విద్యార్థి వన్నె తేవడం కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి గౌలీదొడ్డి కళాశాలలో ఇలాంటి సీటు దక్కడం అభినందనీయమన్నారు. ఈ కళాశాలలో చదివినటువంటి విద్యార్థులు ఐఐటి సాధించడం చాలా సులువు అన్నారు. ప్రవేశం సాధించిన విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు తోపాటు ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, తాడూరి సంపత్ కుమార్, మారేపల్లి రాజు, గుడి కాడి కొమురయ్య, శనిగరం నారాయణ, అజ్మీర కవిత, జడల విజయ శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పల్లె స్నేహ లతోపాటు తదితరులు అభినందించారు.

# 55 వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

ముస్తాబాద్, (ప్రభాతవార్త

సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కార్మికుల సమస్యల కోసం హక్కుల సాధన కోసం సిఐటియు లోకిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బస్టాండ్ చౌరస్తా వద్ద 55వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆకుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సిఐటియు అధ్యక్షుడు లోపిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొల్లాటి బాబు, ప్రధాన కార్యదర్శి లచ్చి గారి రమేష్, బదుగు బిక్షపతి, కోమట పోచయ్య, రాజు, దేవరాజు, శ్రీను, సుధాకర్, బాబాయ్, రేణుక వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కార్మికులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన లక్కం బాబు

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు శుక్రవారం రోజు హైదరాబాద్ క్వార్టర్స్ లోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ సమాచార పౌర సంబంధాలు రోడ్లు భవనాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ సమావేశంలో మంత్రి తో భూ భారతి,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గ్రామాలలో రోడ్లు మొదలైనా అంశాలపై మంత్రితో మాట్లాడినట్లు తెలియజేశారు కార్యక్రమంలో అడవి పదిర ఉత్తం అంజయ్య, బైరి సాయి తనుగుల ప్రకాష్ తదితరులు ఉన్నారు

# ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఎంపీడీవో అనముల రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. మంజూరైన ఇండ్లు లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. ప్రతి ఇల్లు 400 చదరపు అడుగులు నుండి, 600 చదరపు అడుగులు మించకుండా నిర్మించుకోవాలని సూచించారు. ఇండ్లు నిర్మించుకునే వారికి ఇసుక ఉచితంగా అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. జూన్ 30వ తేదీ లోపు పనులు ప్రారంభించని వారి పేర్లు తొలగించి వారి స్థానంలో క్రొత్త వారికి మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముగ్గులు వేసుకునే ముందు పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీకి చమాచారం ఇచ్చి వారు తీసుకునే పోటోకు సహకరించాలని కోరారు. బ్యాంకు అకౌంట్ జిరాక్స్ ఇచ్చి మీ పేరును బిల్లు అనుమతి నమోదులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారు ఇంటి నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. సమావేశంలో పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ ్మ , మాజీ సర్పంచ్ పూజం భూమరాజం, కూరెల్లి రామచంద్రం, మోతే భాగ్యలక్ష్మి ్మ, ఎర్ర కావేరి, బానోత్ ప్రవీన్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ లతోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సంతాన సాఫల్య శిబిరానికి విశేష స్పందన

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. సిరిసిల్ల పట్టణంలోని తారకరామ మల్టీ స్పెషాలిటీ , ఫెర్టి9 (కరీంనగర్) ఆసుపత్రులఆధ్వర్యంలో శు ్రవారం సిరిసిల్ల లో ఉచిత మెగా సంతాన సాఫల్య వైద్య శిబిరాన్నినిర్వహించారు. శిబిరంలో దాదాపు 200 మంది పైగా సంతానం లేని దంపతులు ఈ మెగా వైద్య శిబిరంలో వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వైద్య బృందం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా సంతానం లేని దంపతులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని, స్కానింగ్ అవసరమైన వారికి ఫెర్టి9 కరీంనగర్ బ్రాంచ్ లో ఉచితంగా పరీక్షలు చేయబడుతాయని ని తెలిపారు. ఈ శిబిరంలో ఐదుగురు డాక్టర్ల బృందం మరియు తారక రామ హాస్పిటల్ యాజమాన్యం దొంతుల రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 2వ తేదీన జెండా వందనం చేయనున్న ప్రభుత్వ విప్

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు

జారీసిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

వచ్చే నెల జూన్ రెండో తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెండవ తేదీన సోమవారం ప్రభుత్వ విప్ సిరిసిల్లలో జాతీయ జెండా ఆవిష్కరించి ..పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించనున్నారు.

# ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## పని దినాలు, రోజువారి కూలీ పెంచాలని కలెక్టరేట్ ముందు ధర్నా

*భువనగిరి రూరల్ మే 30 ప్రభాతవార్త*

:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని



ఈ కుట్రలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడి చట్టాన్ని పరిరక్షి ంచుకుందామని పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, చట్టపరి రక్షణ కోసం వందలాది మంది కార్మికులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పరిపాలన అధికారి జగన్ కు . వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం బడ్జెట్లో 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉండగా 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు, పని దినాలు తగ్గించడం, జాబ్ కార్డులు ఇవ్వకపోవడం, కూలీ రేటు పెంచకపోవడం, చట్టంలో ఉన్న వాటిని అమలు చేయకుండా మౌలిక వసతులను తగ్గించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ఉపాధి హామీలో పనిచేస్తున్న సమయంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, 2025 జనవరి నుండి నిలుపుదల చేసిన నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలని, జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 164 ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను, ఏ.పి.ఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి, గుంటోజు శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కూకట్ల చొక్కా కుమారి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జెరాములు, జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, కొండాపురం యాదగిరి, సిలివేరి ఎల్లయ్య, దొడ్డి బిక్షపతి, బోయ యాదయ్య, మెతుకు అంజయ్య, మానె సాలయ్య, బొమ్మకంటి లక్ష్మీ నారాయణ, వల్లంబట్ల శ్రీనివాసరావు, చింతకాయల నర్సింహ, గాడి శ్రీనివాస్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 4న జిఎంపిఎస్ మండల సదస్సును జయప్రదం చేయండి

*భువనగిరి ,మే 30 ప్రభాతవార్త :*

జూన్ 4 వ తేదీన భువనగిరిలో నిర్వహించే గొర్రెల, మేకల పెంపందార్లసంఘం 4 మండల సదస్సును జయప్రదం చేయాలని జిఎంపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు దేవునూరి బాలయ్య, పాక జహంగీర్ లుకోరారు. శుక్రవారం మండలంలోని ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి, అనాజిపురం, నమాతుపల్లి గ్రామాలలో మండల సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించి , మాట్లాడారు. గొర్రెల మేకల పెంపందర్ల సంఘం 1995 సంవత్సరంలో ఏర్పాటు అయింది అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని గొర్రెల కాపరులను ఐక్యం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. జి ఎం పి ఎస్ పోరాటాల ఫలితంగానే జీవాలకు ఉచితంగా మందుల పంపిణీ, తుమ్మ మండ, ప్రభుత్వ భూములలో మేత మేపుకోవడానికి జీవో నెంబర్ 1016, 559 జీవోలను తీసుకువచ్చిందన్నారు. గొర్రెల కాపులకు ఎక్స్‌గ్రేషియా కోసం 61 జీవోను తీసుకువచ్చిందని, ఎన్ సి డి సి రుణాలను సాధించి కాపర్లకు రుణాలు ఇప్పించినట్లు తెలిపారు. భవిష్యత్తులో గొర్రె కాపరులకు పెన్షన్లు , రుణమాఫీ అమలు, గొర్రెల పంపిణీ పథకం నగదు బదిలీ కోసం పోరాటం చేయనుందని తెలిపారు. పై సమస్యల పరిష్కారం కోసం జూన్ 4వ తేదీన భువనగిరిలో టీఎన్జీవోఒ తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే మండల సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఈ సదస్సుకు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సొసైటీ అధ్యక్షులు గొర్ల స్వామి యాదవ్, జక్కుల సత్తయ్య యాదవ్, కదిరె జంగయ్య యాదవ్, కడారి కృష్ణ, గొర్ల వెంకటేష్, తెల్జూరి మల్లేష్ యాదవ్, కంబాలపల్లి ఆంజనేయులు, భీమ గాని నరేష్, ఎల్లంల వెంకటేష్, శ్రీరామ్ శ్రీశైలం, నాగుల బాల నరసింహ, శ్రీరామ్ బాలరాజు, కడారి ఐలయ్య, శ్రీరామ్ కృష్ణ, శ్రీరామ్ అంజయ్య , ప్రజాసంఘాల నాయకులు ఎదునూరి మల్లేశం లు పాల్గొన్నారు.

## సాహితీ వేత్త పెద్దిరెడ్డి గణేష్ కు ఎన్టీఆర్ స్మారక అవార్డ్

*సూర్యాపేట టౌన్, మే 30, ప్రభాతవార్త:*



విజయవాడ కు చెందిన ప్రముఖ ఎక్స్ రే సాంస్కృతిక సంస్థ ప్రతి ఏటా స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి పురస్కరి ంచుకుని స్మారక అవార్డు లను ఇస్తుంది. ఈ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ రంగాలలో ప్రముఖులైన వారిని ఈ అవార్డుకు ఎంపిక చేసింది. మనం వికాస వేదిక స్థాపించి, గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సాహితీ ,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన సూర్యాపేట కు చెందిన పెద్దిరెడ్డి గణేష్ ను ఈ అవార్డ్ వరించింది. .నేడు 31 శనివారం సాయంత్రం విజయవాడ సిద్దార్థ కళాశాల ఆడిటోరియం లో ఈ అవార్డ్ ప్రదానం జరగనున్నది. ఇదే వేదిక పై ప్రముఖ నటులునట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కుఎన్టీఆర్ విశిష్ట పురస్కారాన్ని ఇవ్వనున్నారు. పెద్దిరెడ్డి గణేష్ కు ఈ అవార్డ్ రావటం తో జిల్లా వ్యాప్తం గా ఉన్న సాహితీ ప్రియులు సంతోషం వ్యక్త పరిచి శుభా కాంక్షలు తెలిపారు.

## 12మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

మిర్యాలగూడ. మే 30 ప్రభాతవార్త మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామశివారులో పేకాట ఆడుతున్న 12మందిని శుక్రవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు అదుపులో కి తీసుకున్నారు. గ్రామ శివారులో ఉన్న ఖాళీ స్థలములో కొంత మంది పేకాట ఆడుతున్నారనే సమాచారము మేరకు దాడి చేయగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన 12 మంది పేకాట ఆడుతూ పట్టుబడినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. శిబిరం లో రూ.54,000 నగదు, 12 సెల్ ఫోన్లు , 9 మోటార్ సైకిల్

## రజకుల ను ఎస్సీ జాబితాలో చేర్చాలి

*సూర్యాపేట టౌన్, మే 30, ప్రభాతవార్త:*



శుక్రవారం జిల్లా కేంద్రంలోని జరిగిన సమావేశంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర అధ్యక్షుడు ముప్పుబిక్షపతి అన్నారు. దేశంలో 18 రాష్ట్రాలలో ఎస్సీ జాబితాలో రజకులు ఉండగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం బి సి (ఏ) లో కొనసాగడం రజకులకు తీరని నష్టం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 15 లక్షలకు పైగా ఉన్న రజకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు బీసీ వర్గాలతో పాటు అగ్రవర్ణాలు కూడా సహకరించాలని అన్నారు. దయచేసి రజకులకు దయనీస్థితిని అర్థం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయడంతో పాటు తగిన చొరవ తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి అన్నారు. రాష్ట్ర బుల్లెట్ బ్యూరో సభ్యుడు చిలక రాజు శ్రీను మాట్లాడుతూ బీసీ వర్గంలో అట్టడుగు ఎస్సీ జాబితాలోకి రజకులను రాజకీయంగా ఉద్యోగ పరంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని అందుకే ఎస్సీ జాబితాలోకి రజకులను మార్చితే రాజకీయం గాను విద్యాపరం గాను ఉద్యోగ పరంగాను పిల్లలు మంచి భవిష్యత్తును పొందే అవకాశం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వీరమల్లు వెంకన్న, మహిళా అధ్యక్షురాలు గుండెపు దీప, వదిన వెంకన్న, ఉద్యోగ సంఘ అధ్యక్షుడు పగిళ్ల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్రీడా శిక్షణా శిబిరానికి క్రీడా సామాగ్రి పంపిణీ

*భువనగిరి రూరల్ మే 30 ప్రభాతవార్త:*



భువనగిరి మండలం అనాజీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం లో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హాజరై క్యాంపు లో పాల్గొన్న 120 మంది క్రీడాకారులకు ఉచితంగా క్రీడ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ కే టీం సభ్యులు బాత్కా అశోక్,అరవింద్, రఫిక్, నవీన్, ఇంద్రయ్య, వెంకటేష్, బాలకృష్ణ క్యాంపు నిర్వహణ అధికారి పిట్టల అంజయ్య, శ్రీశైలం నవీన్ సాయినాథ్, వర్షిత, గణేష్, నవీన్ గ్రామ యువత పాల్గొన్నారు.

## పదవీ విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*సూర్యాపేట టౌన్, మే 30, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన నేడు జరిగే తన పదవీ విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 1104 ఎంప్లాయిస్ యూనియన్ టౌన్ టు సెక్షన్ నాయకులు నన్నూరు వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించానని నేడు లైన్ మెన్ గా పదవి విరమణ చేస్తున్నానని ఈ కార్యక్రమానికి 1104 విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన

*గుండాల, మే 30 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చేసిన అనుచిత వాక్యా లను ఖండిస్తూ గుండాల మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నిరసన తెలియజేశారు .ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన పాకిస్తాన్ యుద్ధం పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం పేరు వినపడే విధంగా ప్రధానమంత్రి ఉగ్రవాదులను అంతం చేశారన్నారు .ఈ సందర్భంగా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బుక్క చంద్రశేఖర్, వెంపటి సురేష్ ,ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి ,శ్రీకాంత్ యాదవ్ ,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎం.వివాకర్ రెడ్డి ,సీనియర్ నాయకులు అవినాష్ రెడ్డి, కార్తీక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## భూభారతి చట్టంపై మరింత అవగాహన కల్పించాలి

*హోలియా, ప్రభాతవార్త, మే 30:*

భూభారతి చట్టంపై ఇప్పటికే మండలాల్లో అవగాహన సదస్సు లు ఏర్పాటు చేసినప్పటికీ మరింత అవగాహన కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం సూర్యాపేటలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అవగాహన సదస్సులో పాల్గొని అనంతరం ఇందిరమ్మ ఇళ్లపై అర్హులైన వారికి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా అర్హులైన పేదవారికి కేటాయించాలని, నైరుతి రుతుపవనాలు ముందస్తుగా వచ్చాయి కనుక రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను వీలైనంత తొందరగా అందుబాటులో ఉంచాలని, ధాన్యం కొనుగోలు విషయంపై రైతులు, మిల్లర్లు, అధికారులకు మరింత అవగాహన కల్పించాలని వారి దృష్టికి తీసుకువచ్చారు.



# పుట్టిన ఊరు పై మమకారం అభివృద్ధికి సహకారం

తిరుమలగిరి మే 30 ప్రభాతవార్త:

ఉన్న ఊరు కన్నతల్లిని మరవ వద్దని తాను పుట్టిన ఊరుపై మమకారం తో గ్రామ అభివృద్ధిలో సహకారం అందిస్తూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయని కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో పవర్ మేక్ ప్రాజెక్టు లిమిటెడ్ హైదరాబాద్ వారు ఉచితంగా అందించిన కుట్టుమిషన్లను మహిళలకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ మెక్ ప్రాజెక్టు చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జ కిషోర్ బాబు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కి. సత్యనారాయణ కుట్టుమిషన్లను గ్రామంలోని మహిళలకు అందించాలని మంత్రి చెప్పడం తో గ్రామానికి 700 కుట్టు మిషన్లు అందించారని చెప్పారు. ఈ కుట్టుమిషన్ లను ఇట్టికొకటి చొప్పున అందించామని తెలిపారు. గ్రామంలోని బిక్కేర్ వాగుపైన బ్రిడ్జి నిర్మాణానికి, చెక్ డాం, అన్ని వార్డులకు సిసి రోడ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈనెల 4న గ్రామానికి వచ్చి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామేలు, ఎం పి కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో మంత్రి చిన్నాయన గ్రామ ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగిన నలమాద సుదర్శన్ రెడ్డి, సుధీర్ రెడ్డి చూపిన గ్రామ అభివృద్ధి పనులకు మంత్రి నిధులను మంజూరు చేయిస్తూ గ్రామ అభివృద్ధికి



కృషి చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే గ్రామంలోని అన్ని వార్డులకు సిసి రోడ్లు డ్రైనేజీలు మంజూరు కాగా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి అదనపు గదుల కోసం ఒక్క బడికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఉన్న ఊరిని అభివృద్ధి చేయడానికి నిరంతరం సహకారం అందించిన మంత్రికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, బోయపల్లి కృష్ణయ్య, కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఈద్గాల వద్ద మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

భువనగిరి, మే 30 ప్రభాతవార్త:



జూన్ 7 పవిత్ర బక్రీద్ పండుగ ఉన్నందున ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టరు హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు మినీ మీటింగ్ హాలులో బక్రీద్ పండుగ పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు. కరెంట్, మంచినీరు వంటి మౌలిక సౌకర్యాలు ఏర్పాటుచేయాలన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, చెత్త బండ్లు అందుబాటులో ఉంచాలని, చెడు వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటింటికి వేస్టేజ్ కవర్లు పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా ప్రార్ధనా సమయాలలో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అందుబాటులో ఉండాలని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్యలు పరిష్కరించాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద రెవెన్యూ, పోలీస్ వెటర్నరీ అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఎలాంటి అవాంఛనీ యసంఘటనజరగకుండా, సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగకు జరుపుకోవాలని తెలిపారు. పండగను దృష్టిలో పెట్టు కొని అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈద్గాల వద్ద మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్యశాఖ అధికారిని ఆదేశించారు. మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ పవిత్ర బక్రీద్ పండుగ ఉన్నందున మసీదుల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామని, బక్రీద్ పండుగ రోజులలో పూర్తి బందోబస్తు ఉంటుందని, ప్రతి రోజు పెట్రోలింగ్ నిర్వహిస్తామని, సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తామని అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో బక్రీద్ పండగను నిర్వహించుకోవాలని అన్నారు. బక్రీద్ పండుగ రోజున మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఏసిపి లక్ష్మీనారాయణ, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, డిపిఓ సునంద, జిల్లా పశు వైద్య శాఖ అధికారి యాదయ్య, మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి దర్బార్ నిర్వహించిన్ల ఎస్పి

నల్గొండ. ప్రభాతవార్త .మే .30

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆర్మడ్ రిజర్వు సిబ్బందికి ఏర్పాటు చేసిన "దర్బార్" కార్యక్రమంలో జిల్లా ఎస్పి అన్నారు. ఆర్మర్డ్ రిజర్వు సిబ్బందికి నిర్వహించిన దర్బార్ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సాయుధ సిబ్బంది తో మాట్లాడి వారికి విధినిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులు,సమస్యలు, వ్యక్తిగత సమస్యలు,వినతులను అడిగి తెలుసుకునీ సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా కృషిచేస్తాను అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మట్లాడుతూ... శాంతి భద్ర పరిరక్షణ లో సాయుధ దళ పోలీస్ పాత్ర కీలకం అని, జిల్లా లో సాయుధ దళ పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. సిబ్బంది విధులను చక్కగా నిర్వహించడం తో పాటు ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సంక్షేమం పై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజు వ్యాయామం, క్రీడలు,యోగ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. నిరంతరం విధులలో ఉండే సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని వివరించారు. ఈజీ మనీ అంటూ ఆన్లైన్ యాప్ లో ఇన్వెస్ట్ చేసి మోసపోవద్దని, అలాంటి లోన్ ఆప్స్ జోలికి వెళ్లకూడదని అన్నారు. ఆర్థిక పరంగా ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని అందుకు కావలసిన సలహాలు తెలుసుకోనీ ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలని అన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించాలని అన్నారు. సిబ్బందికి విధులలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకొని వారిపై ఒత్తిడి లేకుండా అందరికి సమానంగా విధులు నిర్వహించేలా డ్యూటీలు వేయాలని అధికారులకు ఎస్పి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మర్డ్ రిజర్వు డీఎస్పీ శ్రీనివాసులు,ఏ. ఓ శ్రీనివాసులు, ఆర్ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీనివాస్, హరిబాబు, ఆర్.ఎస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# వికసించిన మే పుష్పం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 30



నందికొండ మున్సిపాలిటీ నాగార్జున సాగర్ హిల్ కాలనీ లో మే పుష్పం ఆలస్యంగా వికసించింది హిల్ కాలనీ కి చెందిన కళభ సదా శివ రామకృష్ణ సుదరాణి దంపతులు రెండు సంవత్సరాల క్రితం తమ ఇంట్లో మే పుష్పం మొక్కను నాటారు. అది ప్రతి సంవత్సరం మే రెండవ వారంలో వికసించేది అని వారు తెలిపారు. కానీ ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉండటం తో మే నాల్గవ వారంలో వికసించిందని వారు తెలిపారు. మూడవ వారంలో వర్షాలు పడటం తో రెండు రోజుల క్రితం మే పుష్పం వికసించిందని పేర్కొన్నారు. మే పుష్పాన్ని చుట్టుపక్కల వారు ఆసక్తిగా తిలకిస్తారని వారు పేర్కొన్నారు.

# జర్నలిస్టుల ఉద్యమ స్ఫూర్తితో టీజేఎఫ్ రజతోత్సవ సభలకు తరలిరావాలి

మిర్యాలగూడ. మే 30 ప్రభాతవార్త

జర్నలిస్టుల ఉద్యమ స్ఫూర్తితో టీజేఎఫ్ రజతోత్సవ సభలకు తరలిరావాలని టీయూడబ్ల్యూజే (హెచ్143) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అన్నెబోయిన మట్టయ్య కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సార్ నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సంస్థగా టీజేఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. గమ్యాన్ని ముద్దాడే వరకు అకుంఠిత దీక్షతో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాకారమైన వేళ ట్రేడ్ యూనియన్ గా టీయూడబ్ల్యూజే (హెచ్143) రూపాంతరం చెందిందని వివరించారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి బలమైన ఉద్యమాన్ని నిర్మించి, గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలు కొనసాగించిందన్నారు. నాటి పోరాట ఘట్టాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వివరించారు. ఈనెల 31న హైదరాబాద్ లోని జల విహార్ లో జరుగనున్న జర్నలిస్టుల జాతరకు అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి రజతోత్సవ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే (హెచ్143) మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు జంగా లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోయ సునీల్, పట్టణ మండల అధ్యక్షుడు ధనావత్ రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి నడ్డి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐని మరింత బలోపేతం చేయాలి

చౌటుప్పల్, మే 30 ప్రభాతవార్త



నిత్యం ప్రజల సమస్యలపై ఉద్యమాలను నిర్వహిస్తున్న సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డిలు కోరారు. శుక్రవారం సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం పల్లె శేఖర్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండా ప్రజా ఉద్యమాలే అజెండాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఉద్యమాలను నిర్వహిస్తున్న ఘనత సిపిఐకే దక్కిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నాటికి సిపిఐని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఎస్.ఎ.రహమాన్, దాసరి అంజయ్య, బద్దుల సుధాకర్ యాదవ్, టంగుటూరి రాములు, నీళ్ల భిక్షపతి, రోషనగారి అంజయ్య, కాకి పాండు, కౌసల్య, దాసరి కృష్ణ తదితరులున్నారు.

